News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in


# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక


Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :136 | ఖమ్మం | మంగళవారం, జూలై 1, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# పేలిన రియాక్టర్... 19 మంది మృతి?









- ఫ్యాక్టరీలో చెల్లాచెదురుగా పడిపోయిన కార్మికులు
- పేలుడు ధాటికి కుప్పకూలిన రియాక్టర్ షెడ్
- ఘటనా స్థలికి మంత్రులు వివేక్, దామోదర రాజనర్సింహ
- 34 మందికి గాయాలు, కానరాని ఐదుగురి ఆచూకీ
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- పీఎం మోదీ, సీఎం రేవంత్‌రెడ్డిల దిగ్భ్రాంతి
- కొనసాగుతున్న సహాయ చర్యలు

వివరాలు 2లో..

పాశమైలారంలోని సిగాచీ ఇండస్ట్రీస్‌లో విస్ఫోటం
మంటల్లో చిక్కుకుని 19 మంది మృత్యువాత

## తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు

- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిపై వీడిన ఉత్కంఠ.. కొత్త సారథిగా రామచందర్‌రావు
- తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడిగా రామచందర్‌రావు ఖరారు
- అధ్యక్ష పదవి ఎంపికపై కొద్దిరోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెర
- ఈటల, అర్వింద్, లక్ష్మణ్ వంటి సీనియర్లను వెనక్కి నెట్టి పదవి కైవసం
- ఆరెస్సెస్, పార్టీలోని సీనియర్ల మద్దతు రామచందర్‌రావుకేనని వెల్లడి



తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షునిగా రామచం ద్రరావు ఎన్నికయ్యారు. అధ్యక్ష ఎన్ని క నామినేషన్ గడువు ముగిసే సమ యానికి.. ఒకే ఒక్క నామి నేషన్ దాఖలు అయ్యింది. అది కూడా రామచంద్రరా వుదే.

వివరాలు 2లో..

## అమరావతిలో క్వాంటమ్ పార్క్..

### ఏపీని టెక్ హబ్‌గా తీర్చిదిద్దుతామన్న సీఎం చంద్రబాబు

- విజయవాడలో క్వాంటమ్ వ్యాలీపై జాతీయ స్థాయి వర్క్‌షాప్
- అమరావతిలో క్వాంటమ్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం ప్రకటన
- ప్రభుత్వంతో చేతులు కలపనున్న టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ
- భవిష్యత్ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని చంద్రబాబు పిలుపు
- అధునాతన టెక్ కేంద్రంగా అమరావతిని తీర్చిదిద్దుతామన్న సీఎం

రాజధాని అమరావతిని అధునాతన సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ఏపీలోని కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేసింది. భవిష్యత్ టెక్నాలజీగా భావిస్తున్న క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో అమరావతిలో క్వాంటమ్ పార్క్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రభుత్వంతో కలిసి ఈ బృహత్తర ప్రాజెక్టులో పాలుపంచుకునేందుకు టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థలు ముందుకు రావడం విశేషం. విజయవాడలోని ఓ హెూటల్‌లో రాష్ట్ర ప్రభుత్వం

వివరాలు 2లో..



## పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేం

- ఈ ప్రాజెక్టుకు అభ్యంతరాలు వచ్చాయన్న కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ
- గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్ తీర్పును పరిశీలించాలన్న కమిటీ
- పర్యావరణ ప్రభావంపై అంచనా వేసిన తర్వాతే అనుమతి అన్న కమిటీ



పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు చేయలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటి స్పష్టం చేసింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి పలు అభ్యంతరాలు ఉన్నాయని పేర్కొంది. అనుమతులు ఇవ్వాలంటే గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ తీర్పును పరిశీలించవలసి ఉంటుందని తెలిపింది. పర్యావరణ అనుమతుల

వివరాలు 2లో..

## టెర్రరిస్ట్‌లకు టార్గెట్ అయ్యా.. మీకో దండం.. మీ పార్టీకో దండం



### బీజేపీకి రాజాసింగ్ రాజీనామా

- బీజేపీ సభ్యత్వానికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా
- రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల వేళ సంచలన నిర్ణయం
- తన అనుచరులను బెదిరించారని తీవ్ర ఆరోపణ

: తెలంగాణ బీజేపీ అధ్యక్ష ఎన్నిక కమలం పార్టీలో కల్లోలం రేపింది. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా రామచంద్రర్ రావు నియామకంపై తీవ్ర అంసృప్తితో ఉన్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా రాజాసింగ్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఎన్నికకు

వివరాలు 2లో..

## జేసీ ముండమోపి రాజకీయాలు చేస్తున్నాడు



- జేసీ ప్రభాకర్ రెడ్డిపై ఎస్పీకి వైసీపీ నేతల ఫిర్యాదు
- కోర్టు అనుమతించినా తాడిపత్రిలోకి రానివ్వడం లేదని కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆవేదన
- వైసీపీ కార్యకర్తలను నరుకుతానంటూ జేసీ బెదిరిస్తున్నారని ఆరోపణ

వివరాలు 2లో..

## అక్రమ నిర్మాణాలపై.. చేతులు దులిపేసుకుంటున్నారు

### ఆయా అధికారుల చిత్రాలను ట్యాంక్‌బండ్‌పై ప్రదర్శించాలి హైకోర్టు వ్యాఖ్యలు



నగరంలో అక్రమ నిర్మాణాల తొలగింపునకు సంబంధించి అధికారులు అనుసరిస్తున్న తీరుపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తంచేసింది. ఆయా అధికారుల ఫొటోలను ట్యాంక్‌బండ్‌పై ప్రముఖంగా ప్రదర్శించాలని వ్యాఖ్యానించింది

వివరాలు 2లో..

# పేలిన రియాక్టర్..19 మంది మృతి?

రాష్ట్ర చరిత్రలోనే ఘోర పారిశ్రామిక ప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం ఉదయం హైదరాబాద్ శివారులోని సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలో సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఔషధ పరిశ్రమలో భారీ విస్ఫోటం సంభవించింది. ఇప్పటివరకు 19 మృతదేహాలను వెలికితీయగా శిథిలాల కింద మరికొందరు చిక్కుకొన్నారని, మృతుల సంఖ్య పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు. పేలుడు సమయంలో ఏకంగా 700-800 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ కారణంగానే అక్కడ పనిచేస్తున్న వారిలో ఐదుగురు సజీవ దహనమయ్యారు. ప్రమాద తీవ్రతకు పరిశ్రమ భవనంలో 14 అంగుళాల మందంతో ఉన్న ప్లింత్‌బీమ్‌లు సైతం విరిగి, కుప్ప కూలిపోవడంతో నష్టతీవ్రత అనూహ్యంగా పెరిగింది. పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఇలంగోవన్ క్వాలిటీ కంట్రోల్ విభాగం నుంచి కిందికి దిగుతున్న సమయంలోనే పేలుడు

జరగడంతో ఆయన మృతదేహం 50 మీటర్ల దూరం వరకు ఎగిరి పడిందంటే పరిస్థితి తీవ్రతను ఊహించవచ్చు. ఈ ఘటనపై ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు... మంత్రులు దామోదర్ రాజనర్సింహ, వివేక్‌ల ఆధ్వర్యంలో ఎన్డీఆర్ఎఫ్, హైడ్రా, అగ్నిమాపక సిబ్బంది యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టగా... 11 అగ్నిమాపక శకటాలు మంటలను అదుపు చేశాయి. సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్ సహాయ చర్యల్లో పాల్గొన్నారు.

**మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది**

**అప్పుడా ప్రాంగణంలో 147 మంది...**

గుజరాత్ కేంద్రంగా పనిచేస్తున్న సిగాచీ సంస్థకు తెలంగాణ, మహారాష్ట్రల్లో పరిశ్రమలు ఉన్నాయి. పాశమైలారం పారిశ్రామికవాడలో దాదాపు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఔషధ తయారీ పరిశ్రమ ఉంది. ఇక్కడ ముడి సరకును శుద్ధి చేసి మైక్రో క్రిస్టలైన్ సెల్యులోజ్ అనే ఔషధాన్ని తయారు చేస్తారు. దీన్ని వివిధ ఔషధ తయారీ సంస్థలకు విక్రయిస్తారు. ఈ పరిశ్రమలో నాలుగు బ్లాకులున్నాయి. సెక్యూరిటీ బ్లాక్ వెనకవైపు ప్రొడక్షన్ విభాగముంది. ఇక్కడే ఔషధం తయారీ జరుగుతుంది. దీనికి పైఅంతస్తులో క్వాలిటీ కంట్రోల్, అడ్మిన్ విభాగాలు ఉన్నాయి. ఇక్కడ మొత్తం 189 మంది సిబ్బంది పని చేస్తుంటారు. వీరిలో ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వారే ఎక్కువగా ఉంటారు. సోమవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో సిబ్బంది అంతా యథావిధిగా విధులకు హాజరయ్యారు. ముడి సరకును శుద్ధి చేసేందుకు స్ప్రేయర్ డ్రయ్యర్‌ను ఉపయోగిస్తారు. అది ఉదయం 9.50 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలిపోయింది. ఏం జరుగుతోందో తెలిసేలోపే పైఅంతస్తు కుప్పకూలింది. పక్కనే ఉన్న మరో భవనం పాక్షికంగా ధ్వంసమైంది. క్వాలిటీ కంట్రోల్‌తోపాటు మరో విభాగానికి మంటలు దావానలంలా వ్యాపించాయి. ఆ సమయంలో 147 మంది పరిశ్రమ ఆవరణలో ఉన్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. వారిలో ఘటనాస్థలంలోనే 17 మంది మృతిచెందగా, ఇద్దరు ఆసుపత్రిలో ప్రాణాలు విడిచారు. మృతుల్లో ఒడిశాకు చెందిన శశిభూషణ్, బిహార్‌కు చెందిన నాగ్‌నాథ్ తివారీ, జగన్‌మోహన్‌లను గుర్తించారు. ఐదుగురి ఆచూకీ లభించడంలేదు. 34 మంది గాయపడగా, వారికి వివిధ ఆసుపత్రుల్లో చికిత్స చేయిస్తున్నారు. 64 మంది కార్మికులు, 22 మంది ఇతర సిబ్బంది, ముగ్గురు భద్రతా సిబ్బంది క్షేమంగా బయటపడ్డారు.

**ప్రమాదస్థలిలో బాధిత కుటుంబసభ్యుల రోదనలు**

**అక్కడంతా భీతావహం**

కాలిపోయిన మృతదేహాలు... హాహాకారాలు చేస్తున్న క్షతగాత్రులు.. శిథిలాలు తొలగిస్తున్న కొద్దీ బయటపడుతున్న శవాలు... తమ వారికోసం బాధితుల ఆర్తనాదాలతో పరిశ్రమ చుట్టుపక్కల భీతావహంగా మారింది. స్ప్రేయర్ డ్రయ్యర్ పేలగానే దానికి సమీపంలో పనిచేస్తున్న కార్మికులు ఏంజరుగుతుందో తెలుసుకునేలోపే కాలిపోయారు. రియాక్టర్‌కు ముడి పదార్థాన్ని తీసుకొచ్చే పైపులైన్లు, తయారైన పదార్థాన్ని నిల్వ చేసేందుకు వాడే పైపులు కూడా కరిగిపోయినట్లు సహాయ చర్యల్లో పాల్గొన్న సిబ్బంది చెబుతున్నారు. శిథిలాలను తొలగిస్తున్న కొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి. బరువైన పైపులు, సిమెంటు బీమ్‌లు, ఇనుప గడ్డర్లను క్రేన్లతో తొలగించడానికే చాలా సమయం పడుతోంది. కాలిపోయిన మృతదేహాల నుంచి వస్తున్న కమరు వాసన, రసాయనాల దుర్గంధం కలిసి ఆ ప్రాంతంలో ముక్కుపుటాలు అదురుతున్నాయి.

**డీఎన్ఏ పరీక్షలే దిక్కు**

మృతదేహాలను గుర్తుపట్టడానికి డీఎన్ఏ పరీక్షలే దిక్కని వైద్యులు చెబుతున్నారు. ఇక్కడ చనిపోయిన వారిని... వారివారి కుటుంబ సభ్యుల డీఎన్ఏలతో పోల్చిచూసి గుర్తించాల్సి ఉంటుంది. అప్పటివరకూ మృతదేహాల అప్పగింత సాధ్యంకాకపోవచ్చు.

**పేలుడు ఎందుకు జరిగిందంటే...**

స్ప్రేయర్ డ్రయ్యర్‌లో జరిగే రసాయన మిశ్రమ ప్రక్రియతో ఉష్ణోగ్రత అనూహ్యంగా పెరుగుతుంది. దాన్ని ఎప్పటికప్పుడు స్థిరీకరించేందుకు బ్లో ఎయిర్ హ్యాండ్లర్లను ఉపయోగిస్తారు. గాలిని పీల్చుకొని వదలడంతో వీటిలో దుమ్ము పేరుకుంటుంది. వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తుండాలి. లేకుంటే స్ప్రేయర్ డ్రయ్యర్ పనితీరు మందగిస్తుంది.

బ్లో ఎయిర్ హ్యాండ్లర్‌ను శుభ్రం చేయడంలో నిర్లక్ష్యం కారణంగా దుమ్ము పేరుకుందని, అందుకే డ్రయ్యర్‌లో ఉష్ణోగ్రత అదుపులోకి రాకపోవడంతో పేలుడుకు దారితీసి ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు పరిశ్రమల శాఖకు చెందిన ఓ సీనియర్ అధికారి తెలిపారు. అలానే స్ప్రేయర్ డ్రయ్యర్‌లో ముడి ఔషధాన్ని శుద్ధి చేయడానికి హైడ్రోజన్ పెరాక్సైడ్ వాడుతుంటారని, ఇది నిబంధనలకు విరుద్ధమని, పేలుడుకు ఇది కూడా కారణమై ఉండవచ్చునేది మరో వాదన.

**క్షతగాత్రులకు ప్రాణాపాయం లేదు: మంత్రులు**

ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రులు దామోదర్ రాజనర్సింహ, గడ్డం వివేక్‌లు పరామర్శించారు. బాధిత కుటుంబాల సభ్యులకు ధైర్యం చెప్పారు. క్షతగాత్రుల్లో ఎవరికీ ప్రాణాపాయం లేదని, ఇద్దర్ని మెరుగైన చికిత్స కోసం అపోలో హాస్పిటల్‌కు తరలించామన్నారు. ప్రమాద ఘటనను రాజకీయం చేయొద్దని కోరారు.

# తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు

- మొదటి పేజి తరువాయి

దీంతో అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. ఈ విషయాన్ని కేంద్ర అధిష్టానం అధికారింగా ప్రకటించాల్సి ఉంది. ఎంపిక మాత్రం లాంఛనమే. ముందుగా అనుకున్నట్లే.. రామచంద్రరావు ఎంపికను డిసైడ్ చేయించి.. ఆ తర్వాత ఒకే ఒక్క నామినేషన్ దాఖలు అయ్యే విధంగా చూసింది పార్టీ. మధ్యలో మరో ఎమ్మెల్యే రాజాసింగ్ పోటీకి ప్రయత్నించినా.. ఆ తర్వాత ఆయన విరమించుకుని.. ఏకంగా పార్టీకే రాజీనామా చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష ఎన్నికకు పార్టీ హైకమాండ్ సోమవారం (జూన్ 30) నామినేషన్లు స్వీకరించింది. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఎన్నిక ఇంచార్జులు నామినేషన్లు స్వీకరించారు. సాయంత్రం 5 గంటలకు నామినేషన్ దాఖలకు గడువు ముగిసింది. సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచందర్ రావు ఒక్కరే అధ్యక్ష ఎన్నికకు నామినేషన్ దాఖలు చేశారు. రామచందర్ రావు నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నామినేషన్ దాఖలకు గడువు ముగిసే సమయానికి రామచందర్ రావు ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఆయన ఎన్నిక లాంఛనమైంది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు ఎన్నిక ఏకగ్రీవమైంది. అధికారక ప్రకటన ఒక్కటే ఉంది. ఎన్నిక షెడ్యూల్ ప్రకారం.. 2025, జూలై 1న రాష్ట్ర నూతన అధ్యక్షుడి పేరును పార్టీ అధిష్టానం ప్రకటించనుంది. బీజేపీ ఫైర్ బ్రాండ్, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా అధ్యక్ష ఎన్నికకు నామినేషన్ దాఖలు చేసేందుకు పార్టీ ఆఫీస్?కు వచ్చారు.

నాటకీయ పరిణామాల నేపథ్యంలో ఆయన నామినేషన్ దాఖలు చేయలేదు. పార్టీ హైకమాండ్ ముందుగానే రామచందర్?ను తదుపరి పార్టీ చీఫ్?గా ఎన్నిక చేయాలని డిసైడ్ కావడంతో ఆయన ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. అధిష్టానం ఆదేశాల మేరకు ఇతర నేతలు ఎవరు

నామినేషన్ వేయకుండా ఎన్నిక ఏకగ్రీవం అయ్యేందుకు సహకరించారు. బీజేపీ అధ్యక్ష ఎన్నిక రేసులో మొదటి నుంచి ముందు వరుసలో ఉన్న ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్ చివర్లో రేసు వైదొలిగారు. కేంద్ర నాయకత్వంతో రామచందర్ రావు వైపు మొగ్గు చూపడంతో వీరు అధ్యక్ష ఎన్నికకు నామినేషన్ దాఖలు చేయలేదు. దీంతో అధ్యక్ష పదవిపై పెట్టుకున్న వీరి ఆశలు అడియాశలు అయ్యాయి. మరోవైపు.. రామచందర్ ఎన్నిక పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన రాజాసింగ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఏకంగా బీజేపీకి రాజీనామా చేశారు. ఈ మేరకు ప్రస్తుత తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డికి రాజీనామా లేఖను అందజేశారు. మీకో దండం.. మీ పార్టీకో దండం అంటూ తీవ్ర అసహనంతో పార్టీకి గుడ్ బై చెప్పారు.

# అమరావతిలో క్వాంటమ్ పార్క్..

సోమవారం 'క్వాంటమ్ వ్యాలీ' అనే అంశంపై జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఐటీ, ఫార్మా, వాణిజ్య, నిర్మాణ రంగాలకు చెందిన పలువురు పారిశ్రామికవేత్తలు, కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సదస్సులో చంద్రబాబు మాట్లాడుతూ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రభుత్వంతో చేతులు కలిపిన టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ సంస్థలకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తాను గతంలో సీఎంగా ఉన్నప్పటి అనుభవాలను చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. "నేను తొలిసారి సీఎంగా బాధ్యతలు చేపట్టే సమయానికి ఐటీ పరిశ్రమ వేగంగా విస్తరిస్తోంది. అప్పట్లో మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌తో సమావేశమై ఐటీ అభివృద్ధిపై చర్చించాను. పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో హైటెక్ సిటీని నిర్మించాలని ఎల్ అండ్ టీ సంస్థను కోరాను. ఆ స్ఫూర్తితోనే ఇప్పుడు అమరావతిని అభివృద్ధి చేస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఐటీ హబ్‌గా ఎదుగుతుందని తాను ఆనాడే చెప్పానని అన్నారు.

అమరావతిని కేవలం పరిపాలనా నగరంగానే కాకుండా, ప్రపంచ స్థాయి సాంకేతిక కేంద్రంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు.

"రాజధాని ప్రాంతానికి ఇప్పటికే అనేక ఐటీ సంస్థలు తరలివస్తున్నాయి. ముఖ్యంగా క్వాంటమ్ టెక్నాలజీపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నాం. యువత, నూతన ఆవిష్కరణలతో ముందుకు వచ్చే స్టార్టప్ కంపెనీలను అమరావతికి రావాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాం" అని ఆయన వివరించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి సాంకేతికతను ఒక ముఖ్యమైన సాధనంగా ఉపయోగించుకుంటామని చంద్రబాబు తెలిపారు.

# పధాని మోదీ విదేశీ పర్యటన.. 8 రోజులు, 5 దేశాల్లో పర్యటన!

- జులై 2 నుంచి 9 వరకు ప్రధాని మోదీ 8 రోజుల విదేశీ పర్యటన
- ఘనా, ట్రినిడాడ్, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాలను సందర్శించనున్న ప్రధాని
- బ్రెజిల్‌లో జరగనున్న 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొననున్న మోదీ
- గ్లోబల్ సౌత్ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమే ప్రధాన లక్ష్యం
- దశాబ్దాల తర్వాత ఘనా, ట్రినిడాడ్‌లో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరో విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. జులై 2వ తేదీ నుంచి ఎనిమిది రోజుల పాటు రెండు ఖండాల్లోని ఐదు దేశాల్లో ఆయన పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాలను సందర్శిస్తారు. బ్రెజిల్‌లో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనడంతో పాటు, గ్లోబల్ సౌత్‌లోని కీలక దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్ఠం చేసుకోవడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది.

**దశాబ్దాల తర్వాత కీలక దేశాల్లో పర్యటన**

విదేశాంగ శాఖ ఆర్థిక సంబంధాల కార్యదర్శి దమ్ము రవి తెలిపిన వివరాల ప్రకారం, ప్రధాని మోదీ తన పర్యటనను జులై 2న ఆఫ్రికా దేశం ఘనాతో ప్రారంభిస్తారు. జులై 3 వరకు అక్కడే ఉంటారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని ఘనాలో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఘనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఆర్థికం, ఇంధనం, రక్షణ రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడంపై చర్చిస్తారు. అనంతరం జులై 3, 4 తేదీల్లో కరేబియన్ దేశమైన ట్రినిడాడ్ అండ్ టొబాగోలో పర్యటిస్తారు. 1999 తర్వాత ఈ దేశంలో భారత ప్రధాని పర్యటించడం కూడా ఇదే ప్రథమం.

**అర్జెంటీనాతో వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చలు**

అక్కడి నుంచి ప్రధాని నేరుగా దక్షిణ అమెరికాలోని అర్జెంటీనాకు వెళ్తారు. జులై 4, 5 తేదీల్లో ఆ దేశంలో పర్యటిస్తారు. అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలేతో మోదీ విస్తృతంగా చర్చిస్తారు. రక్షణ, వ్యవసాయం, మైనింగ్, చమురు, గ్యాస్, పునరుత్పాదక ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులు వంటి కీలక రంగాల్లో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అంశాలపై ఇరువురు నేతలు దృష్టి సారిస్తారు. ఈ పర్యటన ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

**బ్రిక్స్ సదస్సులో కీలకోపన్యాసం**

అర్జెంటీనా పర్యటన ముగిశాక, ప్రధాని మోదీ జులై 5 నుంచి 8వ తేదీ వరకు బ్రెజిల్‌లో పర్యటిస్తారు. రియో డి జనీరో వేదికగా జరగనున్న 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొంటారు. ఈ సదస్సులో ప్రపంచ పాలనా సంస్కరణలు,

శాంతి భద్రతలు, కృత్రిమ మేధస్సు వినియోగం, వాతావరణ మార్పులు, ప్రపంచ ఆరోగ్యం, ఆర్థిక అంశాలపై ప్రధాని తన అభిప్రాయాలను పంచుకోనున్నారు. సదస్సు సందర్భంగా పలు దేశాధినేతలతో కూడా ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. చివరగా, జులై 9న నమీబియాకు చేరుకుని ఆ దేశంతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ప్రధాని నమీబియా పార్లమెంటులో ప్రసంగించే అవకాశం కూడా ఉందని సమాచారం.

## అక్రమ నిర్మాణాలపై.. చేతులు దులిపేసుకుంటున్నారు

- మొదటి పేజి తరువాయి

. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం ఖానామెట్‌లోని తమ భూమిలో ప్రైవేటు వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదంటూ సయ్యద్ రహీమున్నీసా, మరో ఏడుగురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి సోమవారం విచారణ చేపట్టారు."అక్రమ నిర్మాణాల తొలగింపునకు ఉత్తర్వులు జారీ అయినట్లు స్టాండింగ్ కౌన్సిల్ చెబుతోంది. ఆ ఉత్తర్వులను టాస్క్‌ఫోర్సుకు అప్పగించామని జీహెచ్ఎంసీ కమిషనర్ చెబుతుండగా... పోలీసుల భద్రత లేదని టాస్క్‌ఫోర్సు, అది శాంతిభద్రతల సమస్యంటూ పోలీసులు... ఎవరికి వారు చేతులు దులిపేసుకుంటున్నారు" అని న్యాయమూర్తి పేర్కొన్నారు. 'అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా నగర విధ్వంసానికి వీరే బాధ్యులంటూ.. స్టాండింగ్ కౌన్సిల్‌తోపాటు ఆయా అధికారుల చిత్రాలను రాత్రి కూడా కనిపించేలా ట్యాంక్‌బండ్‌పై పోస్టర్లు వేయించాలి' అని వ్యాఖ్యానించారు. పిటిషనర్లు ఇచ్చిన వినతిపత్రంపై ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేశారు.

## పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేం

- మొదటి పేజి తరువాయి

కోసం సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ)ని సంప్రదించడం అత్యవసరమని సూచించింది. బనకచర్ల ప్రాజెక్టును ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పించిన నివేదికను నిపుణుల కమిటీ పరిశీలించింది. అయితే, 1983లో గోదావరి ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా ఈ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోందని అభిప్రాయపడింది. ఈ ప్రాజెక్టులో నీటి నిల్వలపై కేంద్రం అధ్యయనం చేయాలని, రెండు రాష్ట్రాలకు సంబంధించిన అంశాలకు అన్ని అనుమతులు పొందాలని, పర్యావరణంపై ప్రభావం అంచనా వేసిన తర్వాతే ప్రాజెక్టుకు పూర్తిస్థాయి అనుమతి ఇవ్వడానికి వీలవుతుందని నిపుణుల కమిటీ పేర్కొంది.

## టెర్రరిస్టులకు టార్గెట్ అయ్యా.. మీకో దండం.. మీ పార్టీకో దండం

- మొదటి పేజి తరువాయి

నామినేషన్ వేయడానికి వస్తే.. నన్ను నామినేషన్ వేయనివ్వలేదని ఆరోపించారు. నాకు మద్దతు ఇచ్చిన వారిని కూడా ఫోన్ చేసి బెదిరించారని ఫైర్ అయ్యారు. రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక కేవలం నామమాత్రంగా జరుగుతోందని.. ఎవరిని ప్రెసిడెంట్ చేయాలో ఆల్రెడీ ముందే డిసైడ్ చేశారన్నారు. బీజేపీ సింబల్ పై గెలిచి ఎమ్మెల్యేగా ఉండటం సరికాదని.. అందుకే తన శాసన సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని స్పీకర్ ను కోరాలని కిషన్ రెడ్డికి చెప్పానని అన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావొద్దని అనుకునే వారి సంఖ్య పార్టీలో ఎక్కువైందని ఆరోపించారు. రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడం కోసం ఎంతో కష్టపడుతున్నామని.. కానీ మాకు పార్టీలోనైనా సరైన గుర్తింపు దక్కడం లేదని వాపోయారు. ఇక బీజేపీలో కొనసాగలేనని.. మీకో దండం.. మీ పార్టీకో దండం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు ఎంపిక షాకింగ్?కి గురి చేసిందన్నారు. బీజేపీ కోసం సర్వంధార పోసి నేను, నా కుటుంబం ఉగ్రవాదులకు టార్గెట్?గా మారామన్నారు. బీజేపీకి రాజీనామా చేసినప్పటికీ హిందుత్వం కోసం పోరాడుతూనే ఉంటానని రాజాసింగ్ పేర్కొన్నారు. ఇన్నాళ్లు పార్టీలో సహకరించిన వారిందరికి ఈ సందర్భంగా రాజాసింగ్ ధన్యవాదాలు తెలిపారు.

## జేసీ ముండమోపి రాజకీయాలు చేస్తున్నాడు

అనంతపురం జిల్లా తాడిపత్రిలో రాజకీ య వాతావరణం మరోసారి వేడెక్కింది. తాడిపత్రి మున్సి పల్ ఛైర్మన్, టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర ఆరోపణలు చేస్తూ జిల్లా ఎస్పీ జగదీష్‌కు ఈరోజు ఫిర్యాదు చేశారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ తదితరులు ఎస్పీ కార్యాలయానికి

వెళ్లి తమ ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ, హైకోర్టు అనుమతి ఇచ్చినప్పటికీ పోలీసులు తనను తాడిపత్రి నియోజకవర్గంలోకి అడుగుపెట్టనీయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. "నన్ను తాడిపత్రి వెళ్లేందుకు హైకోర్టు అనుమతించింది. నాకు భద్రత కల్పించాలని రెండు నెలల క్రితమే ఉన్నత న్యాయస్థానం పోలీసులను ఆదేశించింది. అయినా ఆ ఉత్తర్వులను అమలు చేయడం లేదు" అని ఆయన తెలిపారు. జేసీ ప్రభాకర్ రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, "వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను రపా.. రపా.. నరుకుతా" అంటూ బహిరంగంగా బెదిరింపులకు పాల్పడుతున్నారని కేతిరెడ్డి ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తాడిపత్రిలో శాంతియుత వాతావరణం ఉండేదని, ఇప్పుడు జేసీ ప్రభాకర్ రెడ్డి "ముండమోపి రాజకీయాలు" చేస్తూ హింసను ప్రేరేపిస్తున్నారని విమర్శించారు. తన మద్దతుదారులపై దాడులు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని, కేవలం ఒక మున్సిపల్ ఛైర్మన్ చెబితే పోలీసులు నడుచుకోవడం సరికాదని అన్నారు. తనపై చేస్తున్న ఆరోపణలపై జేసీ ప్రభాకర్ రెడ్డితో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నానని ఆయన సవాల్ విసిరారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ, కేతిరెడ్డి పెద్దారెడ్డిపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం దారుణమని అన్నారు. హైకోర్టు ఆదేశాలు స్పష్టంగా ఉన్నా పోలీసులు వాటిని అమలు చేయకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా "రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో" అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా తాడిపత్రిలో కూడా ఈ కార్యక్రమం చేపట్టాల్సి ఉందని తెలిపారు. "తాడిపత్రిలో నియంత పాలన కొనసాగుతోంది. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డిపై ఏవైనా ఆంక్షలు ఉంటే లిఖితపూర్వకంగా ఇవ్వాలి. పార్టీ కార్యక్రమాల నిర్వహణ కోసం ఆయన్ను వెంటనే నియోజకవర్గంలోకి అనుమతించాలి" అని వెంకట్రామిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ ఫిర్యాదుపై ఎస్పీ సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వైసీపీ నేతలు తెలిపారు.

# ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఖాళీగా ఉన్న వైద్యులు, నర్సింగ్ పోస్టులను భర్తీ చేయాలి....

- షుగర్ వ్యాధిగ్రస్తులకు ఇన్సులిన్ అందుబాటులో ఉంచాలి..
- థైరాయిడ్ మెడిసిన్ కొరత నివారించాలి..
- హాస్పటల్ పరిశుభ్రతకు శానిటేషన్ వర్కర్స్ ను పెంచాలి..
- ఐద్వా జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి..
- అఖిల భారత మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ సమస్యలపై సర్వే....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 30,** భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు ఖాళీగా ఉన్న వైద్యులు, నర్సింగ్ స్టాఫ్ పోస్టులను భర్తీ చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు సమస్యలపై ఐద్వా బృందం సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఇంకా 23 మంది వైద్యులు 40 మంది నర్సింగ్ స్టాఫ్ అవసరం ఉందని సర్వే బృందం దృష్టికి వచ్చినట్లు తెలిపారు. 200 పడకల ఆసుపత్రిలో శానిటేషన్ వర్కర్స్ కేవలం 40 మంది ఉన్నారని మరో 40 మంది అవసరం ఉందని తక్షణ మే శానిటేషన్ వర్కర్స్ ని నియమించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. వైద్య సేవలో రోగులకు కావలసిన మెడిసిన్స్ అందుబాటులో లేవని ప్రధానంగా షుగర్ పేషెంట్స్ కు ఇన్సులిన్, థైరాయిడ్ పేషెంట్లకు మెడిసిన్స్ కొరత తీవ్రంగా ఉందని వెంటనే వాటిని తెప్పించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. డెలివరీ వార్డులో ఆపరేషన్ చేసిన డెలివరీ పేషెంట్ వద్ద పిల్లలకు ప్రత్యేక ఊయల గాని బెడ్ గాని లేకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేలో వచ్చిన సమస్యలపై సూపరిండెండెంట్ డాక్టర్ రామకృష్ణను వివరణ కోరగా వైద్యులు కొరత ఉందని పేర్కొన్నారని తెలిపారు. ఏరియా హాస్పిటల్ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని ఆమె తెలిపారు. ఈ సర్వే కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు నాదెళ్ల లీలావతి ఐద్వార్ జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి పట్టణ ఆఫీస్ బ్యారేర్స్ సుబ్బలక్ష్మి,సక్కుబాయి,నాగలక్ష్మి రాధా,తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 30,**
భద్రాచలం మండలం, వెంకటేశ్వర కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకి శాలువాతో సన్మానించారు.
ఈ కార్యక్రమంలో గాదె మాధవ రెడ్డి మరియు మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సంఘం అధ్యక్షులు కాల్వ ప్రకాష్ రావును పరామర్శించిన కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 30,**ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సంఘం పాల్వంచ పట్టణ అధ్యక్షులు కాల్వ ప్రకాష్ రావు ఇటీవల హైదరాబాదు లో గుండెకు శస్త్ర చికిత్స చేయించారు. సోమవారం పాల్వంచ పట్టణ పరిధి నెహ్రూ నగర్ లోని ఆయన నివాసానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో కాల్వ భాస్కరరావు, దాసరి నాగేశ్వరరావు ఎలక రామస్వామి, వై వెంకటేశ్వర్లు, డిష్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.ద

# గిరిజన మహిళలు స్వసక్తితో జీవనోపాధి పెంపొందించు కోవాలి.

- భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట రావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్)జూన్ 30,** ఆదివాసి గిరిజన మహిళలు ఇంటిపట్టునే ఖాళీగా ఉండకుండా స్వసక్తితో జీవనాధారం పెంపొందించు కోవడానికి చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని ఇంటికి అవసరమైన వస్తువులు తయారు చేసి వాటిని అమ్మకాలు జరిపి వారి కుటుంబాన్ని పోషించుకోవడమే కాక పది మందికి ఉపాధి కల్పిస్తున్న మహిళలకు ప్రతి ఒక్కరూ చేయూతని అందించాలని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు.
సోమవారం ఐటీడీఏ కార్యాలయం లోని గిరిజన దర్బార్ కు గిరిజనుల సమస్యలపై ప్రాజెక్టు అధికారి తో చర్చించిన అనంతరం ఎం ఎస్ ఎం ఈ యూనిట్ ద్వారా చిన్న తరహా పరిశ్రమల ద్వారా న్యూట్రిషన్ పదార్థాలు అమ్మకాలు జరిపే స్టాల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి మహిళలు వారే సొంతంగా తయారుచేసిన ఆరు రకాల సబ్బులు షాంపూలు, మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్లు, ఇతర రకాల పచ్చళ్ళు ఐటీడీఏ కార్యాలయానికి వచ్చే ప్రజలకు సరసమైన ధరలకు అమ్మకాలు జరుపుకోవడానికి అవకాశం ఇచ్చి గిరిజన మహిళలకు ఉపాధి కల్పించడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు. వారు తయారు చేసిన వస్తువులు ప్రతి ఒక్కరు కొనుగోలు చేసి వారి జీవన భృతికి తోడ్పాటు అందించాలని అన్నారు. వారు తయారు చేసే సబ్బులు షాంపూలు వివిధ రకాల ఔషధ గుణాలు కలిగిన వనమూలికలు కలిపి శరీరానికి ఎటువంటి రుగ్మతలు రాకుండా అన్ని పదార్థాలు సమపాలల్లో కలిపి తయారు చేస్తారని అటువంటి ఔషధ గుణాలు కలిగిన వస్తువులు ఇంటిల్లిపాది వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన అన్నారు. భద్రాద్రి శ్రీరామ జాయింట్ లీయబిలిటీ మహిళా గ్రూపు సభ్యులు మరియు శ్రీ ముత్యాలమ్మ జాయింట్ లియాబిలిటీ మహిళా గ్రూప్ సభ్యులు రాగి, సజ్జలు, కొర్రలు మరియు ఇతర న్యూట్రిషన్ పదార్థాలతో తయారు చేసే మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్డూలు, మునగ, కరివేపాకు కారంపొడి, మామిడికాయ, గోంగూర పచ్చళ్ళు అమ్మకాలు జరుపు కుంటున్నారని, గిరిజన దర్బార్కు వచ్చే గిరిజనులు కొనుగోలు చేసి వారికి చేయూత అందించాలని అన్నారు. అనంతరం వారు తయారు చేసిన సబ్బులు షాంపూలు ఇతర వస్తువులు, మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపు లడ్లు ఆయన కొనుగోలు చేసి ఐటీడీఏ కార్యాలయానికి వచ్చే నిరుపేదలైన గిరిజనులకు సరసమైన ధరలకు మీరు తయారు చేసిన వస్తువులు అందించాలని గ్రూప్ మహిళలకు తెలిపారు.
ఈ కార్యక్రమంలో గ్రూప్ మహిళలు విజయలక్ష్మి, సమ్మక్క, సున్నం ఈశ్వరి,సున్నం స్వాతి, బేబీ రాణి, జగ్గా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 30,** పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి ఈ రోజు పదవీ విరమణ పొందిన ఒక ఎస్సై,ఒక ఏఎస్సై మరియు ఒక హెడ్ కానిస్టేబుల్ ను సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజా ఎస్పీ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా సత్కరించారు. 41 సంవత్సరాలు పోలీసు శాఖలో పనిచేసి ప్రస్తుతం ఏడుళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఎస్సై మొహమ్మద్ షఫీని, 36 సంవత్సరాలు తమ సేవల ను అందించి భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన ఏఎస్సై సత్య నారాయణని మరియు అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ సోమవారం పదవి విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ చిన్న వెంకటేశ్వర్లు గార్లు ఈ రోజు పదవీ విరమణ పొందడం జరిగింది. పదవీ విరమణ పొందిన ఈ ముగ్గురు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శాలువాలతో మరియు పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పోలీస్ శాఖలో వీరి అనుభవాలను జిల్లా ఎస్పీతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఎంతో కాలంగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం,యోగా,ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అనంతరం పదవీ విరమణ పొందిన ముగ్గురు అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.
ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఏవో మంజ్యా నాయక్ మరియు జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులోఆకోజు సునీల్ కి ముందస్తుబేలు మంజూరు....!

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 30,** ఓ హత్య కేసులో 15వ నిందితుడిగా ఉన్న భద్రాచలం పట్టణానికి చెందిన ఆక్కోజ్ సునీల్ కి తెలంగాణ హైకోర్టు ముందస్తుబేల్ నీ మంజూరు చేసింది. మే ఏడో తారీఖున పట్టణానికి చెందిన కనితి సతీష్ కి అదే కాలనీలోకి చెందిన మరి కొంతమంది యువకులకు జరిగిన ఘర్షణలో కనితి సతీష్ మృతి చెందిన విషయం తెలిసిందే అట్టి కేసులో ఇప్పటికే కొంతమంది నింతులను పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించగా 15వ నిందితుడిగా ఆరోపిస్తూ ఆకో సునీల్ పై పట్టణ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం కూడా తెలిసిందే. అతి జరిగిన మూడు రోజులు అనంతరం కనితి సతీష్ కుటుంబ సభ్యులు పత్రికల సమావేశం పెట్టి పలు రాజకీయ కోణాలలో సునీల్ పై ఆరోపణలు చేయగా ఈ ఉదాంతం కాస్త రాజకీయారంగు పులుముకున్న విషయం తెలిసిందే.




ఇట్టి విషయంపై సునీల్ హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు న్యాయవాదులైన బీవీ కార్తీక్ ఎండి రిజ్వాన్ నేతృత్వంలో పలుమార్లు ముందస్తు బేల్ దాఖలు చేయగా సోమవారం న్యాయమూర్తి ఆకో సునీల్ కి 25వేల రూపాయల పూచికత ముందస్తుబేలను మంజూరు చేశారు.

# కుల దుహంకారణ సమాజానికి సవాలు



**ఆర్ ఐ సంతోష్ కుమార్**

**జూన్ 30 (సీకే న్యూస్) చేగుంట:**మెదక్ జిల్లా చేగుంట మండలం పులిమామిడి గ్రామంలో సోమవారం నాడు చేగుంట మండల్ ఆర్ఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో, సివిల్ రైట్స్ అవగాహన సదస్సు పులిమామిడి గ్రామంలో ఎస్సీ కాలనీలో నిర్వహించారు ఆర్ఐ సంతోష్ కుమార్, మరియు ఎస్సీ హాస్టల్ వార్డెన్ కొత్తపల్లి రమేష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గానికి చెందిన కులస్తులను ఎవరైనా కులం పేరుతో దూషించిన దేవుని గుడిలోనికి రాకుండా అడ్డుపడిన వారి పైన ఎస్సీ, అట్రాస్టీట్ కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు, గ్రామంలో ఎవరైనా కులాంతర వివాహం చేసుకున్నట్లయితే వారికి ప్రభుత్వం తరఫున 50 వేల రూపాయలు నగదు అందిస్తారు మరియు, పై చదువుల కొరకు విదేశాలకు వెళ్లాలంటే ఆర్థికస్తోమత లేకపోతే వారికి రెండు లక్షల రూపాయలు ప్రభుత్వ సహాయం అందజేయడం జరుగుతుంది, అని అన్నారు, ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ ఎస్ఐ 2 బిఖ్యా నాయక్, ఆర్ఐ సంతోష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, కానిస్టేబుల్ ఎస్సీ హాస్టల్ వార్డెన్ రమేష్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, ఎస్సి కులానికి చెందిన సభ్యులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ 60000 రూపాయల చెక్కు అందజేత.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 30.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలో మాజీ సర్పంచ్ రాచకొండ బచ్చయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సంక బుడ్డి శ్రీను ఈరోజు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పాక లింగయ్య కు అందజేసినారు, నాయకులు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు గొప్ప వరం లాంటిది అని అన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 30.**ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శాంతియుత దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి మాట్లాడుతూ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ దీక్ష శిబిరానికి మాజీ వైస్ ఎంపీపీ కుంభం వెంకట్ పాపిరెడ్డి, మాజీ ఎంపీటీసీ వంగాల అశోక్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తిని సహదేవ్ గౌడ్,బిజెపి రాష్ట్ర నాయకులు బందారపు లింగస్వామి,సిపిఐ కార్యదర్శి చలిగంజి వీరస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్, బొడిగె సుదర్శన్, బీఆర్ఎస్ నాయకులు ఐటి పాముల ప్రభాకర్, పబ్బు స్వామి గౌడ్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు దుబ్బ దానయ్య,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరుమండ్ల యాదగిరి, మండల అధ్యక్షుడు కూచిమల్ల నాగేష్ , రాపోలు పవన్ కుమార్ ,బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి,సంఘాల నాయకులు హాజరై సంఘీభావం తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి, చిలుగూరి సత్తిరెడ్డి,సీలోజు శ్రీరాములు,కదిరేని స్వామి, ఐటిపాముల పుష్ప,ఎక్కలదేవి శ్రీనివాస్, కన్నెకంటి శ్రీనివాసచారి,దండ మల్లికార్జున్, కొండూరు సత్తయ్య, ఎదురుగట్ల యాదగిరి, పెద్ద యాదగిరి, సందయ్య, లక్ష్మయ్య, కోమటి సోమయ్య, ఎండి.యూసుబ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు

- కుంగిన కాళేశ్వరం, దరిద్రమైన ధరణి వారి అసమర్ధ పాలనకు నిదర్శనాలు
- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- ములకలపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు



**సి కె న్యూస్ ప్రతినిధి,ములకలపల్లి:** గతంలో పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో ప్రజలకు ఒరిగింది శూన్యం అని, అన్ని వర్గాల వారికి తీవ్ర అన్యాయం చేశారని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ములకలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి మాదారంలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ములకలపల్లి లో సీసీ రోడ్లు, జగన్నాధపురం, పాత గంగారంలో బీటీ రోడ్లు, సీతాయి గూడెంలో పంచాయతీ భవనం, కమలాపురం, చాపరాలపల్లి, రామచంద్రాపురం గ్రామాల్లో రూ. 2.80 కోట్లతో నిర్మించిన సీసీ, బీటీ రోడ్లను ప్రారంభించారు. చాపరాలపల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రూ.22వేల కోట్లతో రైతు భరోసాను అమలు చేసిందని, రూ. 12వేల కోట్లతో పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తోందని అన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. గతంలో పదేళ్లు ఉన్న బీఆర్ఎస్ సర్కార్ హయాంలో చేసిందేమీ లేదని.. కుంగిన, కూలిన కాళేశ్వరం, దరిద్రమైన ధరణి మాత్రమే కనిపిస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పాలనను ఓర్వలేక.. తప్పుడు ఆరోపణలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని, ఈ తీరు మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ గుర్తింపు, మెదక్ జిల్లా విద్యాధికారి, రాధా కిషన్



**జూన్ 30 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల్ చందాయిపేట ప్రభుత్వ పాఠశాలలో సాంఘిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయురాలు కంచర్ల అజిత, పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ, ఉత్తమ ఉపాధ్యాయులకు సమాజంలో ఎప్పుడు గుర్తింపు ఉంటుందని, విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే ఉపాధ్యాయులకు సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని, పాఠశాలలో గత కొన్ని సంవత్సరాల నుండి ఉపాధ్యాయురాలుగా సేవలందించడమే కాకుండా, పిల్లలకు ఆర్థిక సాయం, చేయడం కూడా చాలా సంతోషమని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా, తీర్చిదిద్దడంలో, ఉపాధ్యాయులు కీలక పాత్ర వహిస్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కిషన్, మండల విద్యాధికారి నీరజ, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అమర్ శేఖర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సంతోష, వివిధ సంఘాల జిల్లా,మండల నాయకులు, ఉపాధ్యాయులు, చల్లా లక్ష్మణ్, వెంకట్రాంరెడ్డి , రాజగోపాల్ గౌడ్, వరాల నర్సింలు, విట్టల్ రెడ్డి, రంగా రెడ్డి, జనార్దన్ రెడ్డి,రావుల వెంకటేష్, మనోహర్ రావు, పెంటా గౌడ్, కృష్ణమూర్తి, నరసింహ రావు, బాల పోచయ్య, తిరుపతి రెడ్డి, చల్లా రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం

**సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా**



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, ( వెంకటేష్),జూన్ 30,** ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం అవుతుందని , పేద ప్రజలకు అండగా ఎర్రజెండా ఉంటుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి సాబీర్ పాషా అన్నారు. సోమవారం టేకులపల్లి మండలం సిపిఐ 13వ మహాసభలో పాల్గొని మాట్లాడారు. ఇల్లందు నియోజకవర్గ సిపిఐ నాయకులు సారయ్య, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జమలయ్య, కొత్తగూడెం సిపిఐ నాయకులు నేరెళ్ల రమేష్, టేకులపల్లి మండల కార్యదర్శి గుగులోతు రామచందర్ తదితరులు మాట్లాడారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు అయిత శ్రీరాములు, నాగార్జున చారి, ఎజ్జు భాస్కర్, గుగులోత్ శ్రీను, బానోత్ వీరన్న, కిర్లపూడి సుందర్ పాల్, దేగల రమేష్, జోగా కృష్ణవేణి, గూగులోత్ సోనీ, రాయల ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డ సాందీపులకు నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మారెళ్ల లక్ష్మణరావు



**తల్లాడ/ జూన్/30 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన దొడ్డ సాందీపులు ఇటీవల మరణించారు. సోమవారం అన్నారుగూడెం గ్రామంలో దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు హాజరై చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దొడ్డ శాందీపులు క్లాస్మేట్ కావడంతో మారెళ్ళ లక్ష్మణరావు కొంచెం భావోద్వేగానికి లోనైనారు. నివాళులర్పించిన వారిలో ఎల్లంకి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి సత్యనారాయణ, ఎలమద్ది జనార్ధన్, గుమ్మా వలరాజు ఉల్లి పార్థసారథి, తదితరులు ఉన్నారు

## మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన సందస్సు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న కీసర సీఐ శ్రీనివాస్**

**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్**

: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అహ్మద్గూడలోని వి.ఎం.ఆర్ గ్రామర్ పాఠశాలలో నేషనల్ బంజారా మిషన్ ఇండియా ఎన్.బి.ఎం.ఐ మరియు వి.ఎం.ఆర్ పాఠశాల సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మత్తు పదార్థాల వల్ల కలిగే హానులు, యువతపై వాటి ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా కీసర సీఐ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ, "యువత మత్తు పదార్థాల బారిన పడకుండా ఉండేందుకు అవగాహన అత్యంత అవసరం. విద్యార్థులు దీని గురించి స్పష్టమైన సమాచారం కలిగి ఉండాలి," అని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఎన్‌బిఎమ్ఐ అధ్యక్షుడు కృష్ణ నాయక్ మాట్లాడుతూ, "పిల్లలు ఏమి చేస్తున్నారో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలి. కొంతమంది యువత చెడు మార్గాలవైపు ఆకర్షితులవుతున్నారు. మత్తుకు అలవాటు పడి, గంజాయి వంటి మాదకద్రవ్యాలను వినియోగించి, జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. ఇది వారి మానసిక స్థితిని దెబ్బతీయడమే కాక, నేరాలకు దారి తీసే అవకాశం ఉంది," అని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మణ్ మాట్లాడుతూ, "యువత మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉండాలి. చదువులపై దృష్టి పెట్టి, దేశం, సమాజం, కుటుంబం అందరిని అభివృద్ధి దిశగా తీసుకు వెళ్లేలా జీవించాలి," అని తెలిపారు.మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎన్ బి ఎం ఐ అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్ మాట్లాడుతూ, "విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే క్రమశిక్షణ తప్పనిసరి. తమ దృష్టిని బంగారు




భవిష్యత్తుపై కేంద్రీకరించాలి. బాబాసాహెబ్ అంబేద్కర్, ఏపీజే అబ్దుల్ కలాం, రాజ్ గురు, సుఖదేవ్, భగత్ సింగ్ లాంటి మహానుభావులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి," అని విద్యార్థులను ఉద్దేశించి పిలుపునిచ్చారు.విఎంఆర్ పాఠశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ, "పిల్లలు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చదువుపై దృష్టిపెట్టాలి. మత్తు పదార్థాల పట్ల జాగ్రత్త వహించాలి," అని సూచించారు.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్.బి.ఎం.ఐ అధ్యక్షులు మురళి నాయక్ మాట్లాడుతూ, "తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి యువత సరైన మార్గంలో నడవాలి," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కీసర సీఐ కే శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్, కే లక్ష్మణ్. నేషనల్ బంజారా మిషన్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణా నాయక్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మురళి, వి.ఎం.ఆర్ గ్రామర్ హై స్కూల్ కర్రీస్పాండెంట్ వాకిటి మల్లికార్జున రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయురాలు వాకిటి సుజాత, మల్లేష్, జరుపల హరి,మల్లేష్, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు

- కుంగిన కాళేశ్వరం, దరిద్రమైన ధరణి వారి అసమర్ధ పాలనకు నిదర్శనాలు
- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- ములకలపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

**సికె న్యూస్ ప్రతినిధి,ములకలపల్లి:** గతంలో పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో ప్రజలకు ఒరిగింది శూన్యం అని, అన్ని వర్గాల వారికి తీవ్ర అన్యాయం చేశారని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ములకలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి మాదారంలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ములకలపల్లి లో సీసీ రోడ్లు, జగన్నాధపురం, పాత గంగారంలో బీటీ రోడ్లు, సీతాయి గూడెంలో పంచాయతీ భవనం, కమలాపురం, చాపరాలపల్లి, రామచంద్రాపురం గ్రామాల్లో రూ. 2.80 కోట్లతో నిర్మించిన సీసీ, బీటీ రోడ్లను ప్రారంభించారు. చాపరాలపల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రూ.22వేల కోట్లతో రైతు భరోసాను అమలు చేసిందని, రూ. 12వేల కోట్లతో పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తోందని అన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. గతంలో పదేళ్లు ఉన్న బీఆర్ఎస్ సర్కార్ హయాంలో చేసిందేమీ లేదని.. కుంగిన, కూలిన కాళేశ్వరం, దరిద్రమైన ధరణి మాత్రమే కనిపిస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పాలనను ఓర్వలేక.. తప్పుడు ఆరోపణలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని, ఈ తీరు మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జిల్లా వైద్య ఆరోగ్య అధికారిగా డాక్టర్ ఎస్. జయలక్ష్మి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 30,** తెలంగాణ ప్రజారోగ్యం కుటుంబ సంక్షేమ డైరెక్టర్ ఆదేశాల ప్రకారం, 28- జున్ -2025 నాటి లెటర్ నెం. 2400/ ఈ 1-బి /2025 ద్వారా, కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎల్. భాస్కర్ జూన్ 30, 2025 నుండి పదవీ విరమణ పొందిన తర్వాత విధుల నుండి రిలీవ్ చేయబడ్డారు.ఆయన స్థానం లో, కొత్తగూడెం డిప్యూటీ సివిల్ సర్జన్ డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్. జయలక్ష్మికి తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి పదవికి పూర్తి అదనపు బాధ్యతను అప్పగించారు.

## పదవీ విరమణ ఉద్యోగి మంద అంజయ్య స్వరూప దంపతులకు సహెూద్యోగుల ఘన సన్మానం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 30,** సింగరేణి సంస్థలో ముప్పే ఆరు సంవత్సరాల పాటు పనిచేసే సుదీర్ఘకాలం ఓ సీ- 2 రిలే సి లో ఈ పి ఆపరేటర్ గా పనిచేసి సోమవారం నాడు పదవీ విరమణ చేసిన డంపర్ ఆపరేటర్ మంద అంజయ్య స్వరూప దంపతులను పీకే - 2 నూతన కార్యాలయ ఆవరణలో సింగరేణి యాజమాన్యం, కార్మిక సంఘాల నాయకులు, అధికారులు,సహెూద్యోగులు పీవీ కాలనీ గోల్డెన్ ఫంక్షన్ హాల్లో మాజీ కార్మికులు, బంధుమిత్రులు శాలువా పూలదండలు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉద్యోగపర్వంలో పనిలో అంకిత భావం రక్షణతో కూడిన ఉత్పత్తి అధికారులకు మర్యాద సహెూద్యోగులతో స్నేహభావం వెరసి అంజయ్య సేవలు నూతన ఉద్యోగులకు స్ఫూర్తిదాయకమని 36 ఏళ్ల సర్వీస్ లో ఏ చిన్న రిమార్కు కూడా లేకుండా ఎంతో ఆరోగ్యంగా పదవీ విరమణ చేయటం అంజయ్య ప్రత్యేకత అని కొనియాడారు. అంజయ్య విశ్రాంత జీవితం ఆనందమయం కావాలని అందరూ ఆకాంక్షిస్తూ పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ కె సురేష్ కుమార్, సి రిలే ఇన్ చార్జ్ డిప్యూటీ మేనేజర్ భూక్య భా%శీ%గ్య, సంక్షేమ అధికారి కిరణ్ గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు వై రాంగోపాల్ ఎస్ కుమార్ స్వామి, ప్రాతినిధ్య సంఘం ఐ ఎన్ టి యు సి నాయకులు వత్సవాయి కృష్ణంరాజు, మల్లికార్జున్ అందరితో ఎంతో కలుపుగోలుగా ఉండే అంజయ్య పదవీ విరమణ సందర్భంగా సహెూద్యోగులు బంధుమిత్రులు మాజీ కార్మికులతో వేదిక వద్ద సందడి నెలకొంది.

## జులై 4న గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా 3వ మహాసభల ను జయప్రదం చేయండి

- కాజీపేట రైల్వే స్టేషన్ నుండి ర్యాలీ



**సి.కె న్యూస్ జూన్ 30 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** ధర్మసాగర్ మండలం

గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం హనుమకొండ జిల్లా 3 వ మహాసభ జూలై 4న ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ కాజీపేట లో జరుగుతుందని ఈ మహాసభ కు గొల్ల కురుమలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ధర్మసాగర్ మండల అధ్యక్ష కార్యదర్శులు తొట్టె భీమన్న మామిడి కుమార్ పిలుపునిచ్చారు.

నేడు ప్రకటన విడుదల చేస్తూ మహాసభ ను జయప్రదం చేయాలని కోరారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం గొర్రెలు మేకల పెంపకం దారుల కు గొర్ల పంపిణీ చేస్తామని ప్రకటించి రెండో విడత పంపిణీ చేయకుండా డీడీలు కట్టించుకొని మోసం చేసిందని అన్నారు. ఎన్నికల ముందు కామారెడ్డిలో జరిగిన బీసీ డిక్లరేషన్ కాంగ్రెస్ మేనిఫెస్టో గత ప్రభుత్వం గొర్లు పంపిణీ చేయలేదని నేను అధికరణానికి వస్తే రెండు లక్షల రూపాయలు మూడు నెలలలోనగదు బదిలీ చేస్తామని మేనిఫెస్టోలో 15 ,16 పేజీలలో రాతపూర్వకంగా పెట్టారు అధికరణకు వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న గత ప్రభుత్వంలో కట్టిన 1134 మంది డిడిలను వాపస్ చేసి గొర్లు పంపిణీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. చనిపోయిన గొల్ల కాపర్లకు 10 లక్షల ఎక్స్గ్రేటివ్ ఇచ్చి చనిపోయిన గొర్లు మేకలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని 50 సంవత్సరాలు దాటిన గొల్ల కురుమల అందరికీ నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా ప్రముఖ జానపద కళాకారుడు వరంగల్ శ్రీనివాస్ రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శులు కిల్లె గోపాల్ ,ఉడుత రవీందర్, ప్రొఫెసర్లు ,కార్పొరేటర్లు, కుల పెద్దలు హాజరవుతున్నా. ఈ మహాసభ జయప్రదం చేయుటకు సొసైటీ అధ్యక్షులు పెంపకం అందరూ గొల్ల కురుమలు.అధిక సంఖ్యలో గొల్ల కురుమలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల ఉపాధ్యక్షులు కాసాని పరుశురాములు,. బెల్లం ప్రేమ్,

అధ్యక్ష కార్యదర్శులు పొట్టే భీమన్న మామిడి కుమార్

# ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించిన ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 22 మంది ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ నేపథ్యంలో నిర్వహించిన పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధిఖమ్మం, జూన్ -30:**
ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జూన్ నెలలో పదవి విరమణ పొందుతున్న 22 మంది ఉద్యోగుల కోసం సోమవారం ఏర్పాటు చేసిన పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పదవి విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని అన్నారు. మనకు గుర్తింపు ఉద్యోగం నుంచి లభిస్తుందని అన్నారు. పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు తమ జ్ఞాపకాలను, అనుభవాలను ప్రస్తుత ఉద్యోగులతో పంచుకోవాలని కలెక్టర్ కోరారు.
30 నుండి 40 సంవత్సరాల పాటు ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయం అని, జీవితంలో ఒక ముఖ్యమైన భాగం ముగిసి, మరో అంకం ప్రారంభం అవుతుందని అన్నారు. జీవితంలో మనం చేసిన మంచి పనులు శాశ్వతంగా నిలిచి పోతాయని అన్నారు.
ప్రజలకు వివిధ ప్రభుత్వ శాఖలలో దశాబ్దాల పాటు సేవలు అందించిన ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని, మిగిలిన జీవితం ఆరోగ్యంతో, ఆనందంతో, ప్రశాంతంగా గడవాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.
పదవి విరమణ పొందుతున్న చింతకాని తహసిల్దార్ కే. అనంత రాజు మాట్లాడుతూ చైన్ మెన్ గా విధులలో చేరడం జరిగిందని, అంచెలంచెలుగా పదోన్నతి లభించి, తహసీల్దార్ గా పదవీ విరమణ పొందుతున్నట్లు తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రజలతో నవ్వుతూ కూర్చోబెట్టి మాట్లాడితే వారి సగం సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు.
పదవి విరమణ అందుతున్న జిల్లా పౌర సరఫరాల శాఖ లోని డిప్యూటీ తహసిల్దార్ సి.హెచ్. సత్యనారాయణ మాట్లాడుతూ సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వర పరిష్కారం లభించే అవకాశం ఉంటుందని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో రైతుల సంక్షేమం కోసం పకడ్బందీగా పని చేశామని అన్నారు.
ఈ సందర్భంగా పదవి విరమణ పొందుతున్న ఇతర ఉద్యోగులు వారి అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొగిలి పాక పాపయ్య సహకారంతో చెరువు కట్ట. ఇరువైపుల కంపచెట్లు తొలగింపు.

- జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి సమక్షంలో.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 30.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో, ఉన్నటువంటి (ఎం ఏ ట్యాంక్) ఊర చెరువు మొగిలిపాక నుండిమన గ్రామం లో ఉన్నటువంటి (ఎం ఏ ట్యాంక్) ఊర చెరువు మొగిలిపాక నుండి తుర్కపల్లి వరకు మరియు సర్వేపల్లి వరకు రోడ్డు కి ఇరువైపుల సర్కార్ తుమ్మ చెట్లు పెద్దవిగా పెరిగి రైతులు వాళ్ల బావుల వద్దకి వెళ్ళనికి యిబ్బందిగా మరడంతో మొగిలిపాక గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో శివాలయం లో ప్రహరి గోడ నిర్మాణం చేపట్టడం జరిగింది గ్రామ యువత స్నేహ యూత్ మరియు భజరంగ్ యూత్ సభ్యులు నిర్ణయం తీసుకొని ముడు గ్రామలకు వెళ్ళే ప్రజలకు యిబ్బంది కలుగుతుందనే అంశంపై మన గ్రామశాఖ మాజీ అధ్యక్షులు మొగిలిపాక పాపయ్య గారి సహకారంతో సొంత డబ్బులతో ఈ రోజు చెరువుకట్ట కి ఇరువైపులా సర్కారు తుమ్మ చెట్లను తొలగించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దసాని రామ చంద్రరెడ్డి ముద్దసాని రఘుపతి రెడ్డి జయసింహ రెడ్డి జిల్ల నాయకులు మమిడి సత్తి రెడ్డి జడిగే వెంకన్న కొండమీది సురేష్ ఎస్.కే. హుస్సేన్ జక్కుల ఐలయ్య గంట చంద్రయ్య మర్ల శ్రీశైలం షేక్ మౌలానా తదితరుల పాల్గొనడం జరిగింది పెరిగి రైతులు వాళ్ల బావుల వద్దకి వెళ్ళనికి యిబ్బందిగా మరడంతో మొగిలిపాక గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో గ్రామ యువత స్నేహ యూత్ మరియు భజరంగ్ యూత్ సభ్యులు నిర్ణయం తీసుకొని రెండు గ్రామలకు వెళ్ళే ప్రజలకు యిబ్బంది కలుగుతుందనే అంశంపై మన గ్రామశాఖ మాజీ అధ్యక్షులు మొగిలిపాక పాపయ్య గారి సహకారంతో సొంత డబ్బులతో ఈ రోజు చెరువుకట్ట కి ఇరువైపులా సర్కారు తుమ్మ చెట్లను తొలగించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దసాని రామ చంద్రరెడ్డి ముద్దసాని రఘుపతి రెడ్డి జయసింహ రెడ్డి జిల్ల నాయకులు మమిడి సత్తి రెడ్డి పబ్బు ఎల్లయ్య గౌడ్ జడిగే వెంకన్న కొండమీది సురేష్ ఎస్.కే. హుస్సేన్ జక్కుల ఐలయ్య గంట చంద్రయ్య మర్ల శ్రీశైలం షేక్ మౌలానా తదితరుల పాల్గొనడం జరిగింది

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రజావాణి కార్యక్రమానికి తప్పనిసరిగా జిల్లా అధికారులు హాజరు కావాలి
- ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -30:**ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యతగా భావించి, ఈ కార్యక్రమానికి స్వయంగా హాజరు కావాలని అన్నారు. ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిష్కరించాలని, జిల్లా అధికారులు తమ పరిధిలోనీ సమస్య పరిష్కారం వెంటనే చేయాలని, సమస్య పరిష్కరించలేని పక్షంలో సంబంధిత కారణాలు తెలుపుతూ, దరఖాస్తుదారునికి తెలపాలని సూచించారు.
ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో మానవీయకోణంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అధికారులు పకడ్బందీగా పాటించాలని అన్నారు. ప్రతి వారం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా అధికారులు వారి వారి శాఖ పరిధిలో సమీక్ష చేయాలని, పరిష్కారం నాణ్యతతో చేపట్టాలని, దరఖాస్తుల పరిష్కారం నాణ్యతపై, అదనపు కలెక్టర్ 5 శాతం ప్రజావాణి దరఖాస్తులను క్రాస్ చెక్ చేస్తారని అన్నారు.
ప్రతి జిల్లా అధికారి తన పరిధిలో జరిగే అభివృద్ధి, సంక్షేమ పనులకు సంబంధించి వివరాలు సిద్దం చేయాలని అన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే సీఎస్ వీడియో సమావేశాలకు అవసరమైన నోట్స్ సిద్దం చేసి, ముందస్తుగా సమర్పించాలని అన్నారు.
సోమవారం నాటి ప్రజావాణి లో ఖమ్మం నగరానికి చెందిన వి. మారీష్, ఖమ్మం కలెక్టరేట్ నందు కంప్యూటర్ ఆపరేటర్ గా గతంలో ఎన్నికల సెల్ నందు ఔట్ సోర్సింగ్ లో పని చేశానని, ప్రస్తుతం ఖాళీగా ఉన్నానని, జిల్లా ఆసుపత్రి సదరం క్యాంపు వద్ద ఖాళీగా ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ పోస్ట్ నందు ఔట్ సోర్సింగ్ ద్వారా ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఏఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.
నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామ రైతులు శివారు సర్వే నెంబర్ 378, 379 వైపుగా వెళ్లే బండ్ల బాటను కలుపుకొని కంప ఏర్పాటు చేసుకొని కొంత మంది రైతులు వ్యవసాయం చేస్తున్నారని, దీంతో తమ భూములకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని, బండ్ల బాట యొక్క హద్దులు పునరుద్ధరణ జరిపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ నిబంధనలు ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.
వేంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామ ప్రజలు తమ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు అనర్హులను ఎంపిక చేశారని, వారిని తొలగించి అర్హులను ఎంపిక చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డిఓ కల్లూరుకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.
బోనకల్ మండలం కలకోట గ్రామానికి చెందిన అబ్బూరి కౌశిక్ తనకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి అడ్మిషన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ. ఎస్.డబ్ల్యూ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.
కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామానికి చెందిన నల్లబోలు సుధాకర్ రెడ్డి తనకు 58 శాతం వినికిడి సమస్య ఉన్న పెన్షన్ మంజూరు చేయడం లేదని, దివ్యాంగుల పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం - చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.
ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీఓ ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ లో బిజెపి పోరుబాట కార్యక్రమం



- ఎంపీ ఈటెల రాజేందర్ కు పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేసిన ప్రజలు
- జవహర్ నగర్ లో 100 పడకల ఆసుపత్రి నిర్మించాలి
- డంపింగ్ యార్డ్ ని నాలుగు భాగాలుగా విభజించాలి
- ప్రభుత్వానికి హెచ్చరిక సమస్యలు పరిష్కారం చేయకపోతే.త్వరలో బస్తీలలో పాదయాత్ర చేస్తా.

**సికే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :** సమస్యల పరిష్కారం కోసం బీజేపీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా జవహర్ నగర్ లో బీజేపీ నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్.స్థానికులు తమ సమస్యలను ఎంపీ ఈటలకు వివరించారుఇక్కడ ఉన్నవాళ్ళం ఎక్కువ మంది ఇళ్ళల్లో పనిచేసి బ్రతికే వాళ్ళం. ఇల్లు లేవు. కట్టుకున్న ఇల్లు కూడా కూలగొడుతున్నారు మొరపెట్టుకున్నారు.దవాఖాన లేదు, కాన్పులకు కష్టం అవుతుంది. సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి, తాగునీటి నల్లా కనెక్షన్ ఇవ్వాలని కోరారు.లక్ష్మీపూర్ కాలనీకి దారి లేకుండా కబ్జా చేశారు. అంబులెన్స్ కూడా పోయే దారిలేదని, ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీలో పార్క్ ను నాయకులు కబ్జా చేస్తున్నారు కాపాడాలని, వీరభద్ర కాలనీలో డ్రైనేజీ లేక కాలనీ మొత్తంనిండిపోతుందని,
పాపయనగర్ కాలనీ అంతా చెరువు నీళ్లతోమునుగుతుంది.. శాశ్వత పరిష్కారం ఇవ్వాలని కోరుతున్నామని విన్నవించారు.
బంజారకాలనీలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి ఈటల రాజేందర్ మాట్లాడుతూ :40 ఏళ్ళ క్రితం పొట్టచేత పట్టుకుని వచ్చిన వారికి ఆశ్రయం కల్పించిన గడ్డ ఇది. ఉద్యమ బిడ్డగా, కరోనా సమయంలో పనిచేసిన మంత్రిగా నన్ను చూసి గొప్ప మెజారిటీతో గెలిపించారు.
ఈ ధర్నా ప్రభుత్వానికి హెచ్చరిక.ఇది ఈ ప్రాంతం వారికోసం మాత్రమే కాదు ప్రజలందరి కోసం చేస్తున్న పోరాటం ఇది. మూర?పు గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరిపించాలి అనే ఈ ధర్నా.ఇక్కడ ఉన్న వాళ్ళంతా పేదలు.
దేశం నలుమూలల నుండి వచ్చిన కార్మికులు.డంప్ యార్డ్ పక్కన ఉంటున్నారు.. కెమికల్ నీళ్లతో చచ్చిపోతామని, వాసన చూసినా జబ్బులు వస్తాయని తెలిసినా ఉంటున్నారు అంటే వీరు దిక్కులేని వారని అర్థం కావడం లేదా?బస్తీల మీద పడి ఇల్లు కూలగొడుతున్నారు.
వారికి అండగా పక్షి లెక్క తిరుగుతున్న. హైడ్రాను ఆహా ఓహో అన్న వాళ్లకు మూడు నెలలు అయ్యాక అర్థం అయ్యింది. వారు కూలగొట్టింది పెద్దలవి కావు పేదలవి అని.
కోర్టులను కూడాగౌరవించకుండా రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవహరిస్తుంది.ఎవర్రా మీరు%౦
%పేదల మీద దౌర్జన్యం చేస్తున్నారు.జవహర్ నగర్ లో ఇల్లు ఎందుకు కొల్లగొడుతున్నారు సమాధానం చెప్పాలి. టైగర్ నరేంద్ర, దత్తాత్రేయ, బద్దం బాల్ రెడ్డిలాంటి వాళ్ళు వీళ్లకు ఈ జాగాలు ఇప్పించారు. కాంగ్రెస్ పేదల పక్షం ఇందిరమ్మ రాజ్యం అని చెప్తారు.ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల ఇళ్లను కూలగొట్టడమా ?
మీ చూపు పెద్దోళ్ళ మీదనా ? పేదోళ్ల మీదనా ? మేము మర్యాదగా చెప్పిపోతున్నాం..
అధికారులు పేదల జీవితాలతో చెలగాటమాడితే.. జాగ్రత్త.
మీ పద్దు రాసి పెడుతున్నాం.. ప్రజా క్షేత్రంలో మీకు శిక్ష తప్పదు.మీకు బుద్ది ఉంటే కట్టుకున్న ఇళ్లకు పట్టాలు ఇవ్వండి. మిగిలిన భూముల్లో పేదలకు ఇళ్లను నిర్మించి ఇవ్వండి.కేంద్రం డబ్బులు ఇచ్చినా కేసీఆర్ కి ఇల్లు కట్టడం చేతకాలేదు.. కట్టిన ఇల్లు ఇవ్వలేదు.20 ఏళ్ల క్రితం కట్టిన ఇళ్లను కూడా పంచలేక పోయారు.చిన్న జిల్లాలో కలెక్టర్ ప్రజలందరినీ కలుస్తారు అనుకున్నాం కానీ ఒక్కరోజు రాలేదు. కానీ పోలీసులని పట్టుకొని బుల్డోజర్లు పట్టుకుని వస్తున్నారు. 30 గజాల్లో కట్టుకున్న ఇల్లు కులగొడుతున్నారు.పేదల బస్తీలలో త్వరలో పాదయాత్ర చేస్తా. మీతో యుద్ధానికి సిద్ధం.మీ అధికారం పోలీసుల ఏం చేస్తారో చూస్తాం. కోటిన్నర మంది చెత్త ఒక్క డంప్ యార్డ్ లో వేస్తారా సిటీకి నాలుగు దిక్కుల వేయాలి కదా.ఈ డంప్ యార్డు తో ప్రాణాలతో చెలగాటం ఆడతార ? సిటికి దూరంగా చెత్త వేయాలని కోరుతున్నా. డంప్ యార్డ్ నాలుగు దిక్కుల పెట్టేవరకు మేము ఆందోళన చేస్తాం.దవాఖాన లేక రోడ్డుమీద ప్రసూతి అయ్యి చచ్చిపోతున్నారు వెంటనే ఇక్కడ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి.ప్రజలారా. మీరు చెప్పిన సమస్యలన్నిటి మీద దృష్టి పెట్టి అన్నిటినీ పరిష్కరించే ప్రయత్నం చేస్తాం అన్నారు

# స్కావెంజర్ల, అటెండర్ ల కోసం దరఖాస్తుల ఆహ్వానం



**జూన్ 30 ( సీ కే న్యూస్) చేగుంట :** మెదక్ జిల్లా చేగుంట మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్కావెంజర్స్ గా మరియు అటెండర్ లుగా పనిచేయుటకు ఆసక్తిగల వారిని ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించనైనది. ఈ స్కావెంజర్స్ నియామకానికి ఏడవ తరగతి చదివిన మహిళలు ఎవరైనా సరే అలాగే అటెండర్ గా నియామకానికి పదవ తరగతి అర్హత కలిగిన మహిళలు ఎవరైనా సరే దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 05/07/2025 లోపు దరఖాస్తు చేసుకోగలరని స్కూల్ యాజమాన్యం స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి తెలిపారు. ఆసక్తి గలవారు సంప్రదించ వలసిన నెంబర్ 7660931789.

# నేడు ఎల్ హెచ్ పి ఎస్ ఆవిర్భావ సభ

**సి కె న్యూస్ ప్రతినిధి:** లంబాడి హక్కుల పోరాట సమితి నంగారా బేరి ( ఎల్ హెచ్ పి ఎస్ ) ఆవిర్భావ దినోత్సవ సభ జూలై 1వ తేదీన ఖమ్మం లో నీ కిమ్స్ ఆస్పత్రి సమీపం లో గల సంఘం కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు బద్రు నాయక్ , వీరానారీ మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , బహుజన జేఏసీ చైర్మన్ షేక్. నజీ మా , అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అఖిల్ , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక కో కన్వీనర్ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన లంబాడీల అభివృద్ధి అభ్యున్నతిను కాంక్షిస్తూ వారి హక్కుల సాధనకు ఒక వేదికగా లంబాడి హక్కుల పోరాట సమితి నంగా రాబేరి ( ఎల్ హెచ్ పి ఎస్ ) 1997 జులై ఒకటవ తేదీన ఆవిర్భవించిందని పేర్కొన్నారు. తెలంగాణ మహాజన ఉద్యమ నిర్మాత, సామాజిక ఉద్యమ సూర్యుడు మారోజు వీరన్న సూచన సలహాల నేపద్యంలో ఆవిర్భవించిన ఈ సంఘం ఇప్పటికీ 28 వసంతాలు పూర్తి చేసుకొని 29వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా సభను నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. లంబాడి హక్కుల పోరాట సమితి బి నంగారా బేరి ఉద్యమ ఫలితంగానే తండాలను గ్రామ పంచాయితీలు మార్పు చేయడం జరిగిందని వెల్లడించారు. జూలై 1వ తేదీన ఉదయం 10 గంటలకు జరిగే ఈ సభకు ముందూ ఆర్ అండ్ బీ పూలే చౌక్ లో సంఘం జెండా ఆవిష్కరణ , కేక్ కటింగ్ , ర్యాలీ ఉంటాయన్నారు. సభ లో బహుజనులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆర్ అండ్ బి అతిథి గృహం నుంచి కిమ్స్ ఆస్పత్రి సమీపంలోని సంఘం కార్యాల యం వరకు జరిగే ర్యాలీలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## బ్లడ్ పేరిట అక్రమంగా రక్తము అమ్ముకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**సి కె న్యూస్ ప్రతినిధి/ఖమ్మం :** ఆసుపత్రుల్లో ఆపద వచ్చిందంటే రక్తం కావాలి అంటే ఎన్నో వ్యాయాప్రాయాసాలకు ఓర్చి మిత్రులు బంధువులు రిలేషన్స్ ఎవరున్న ఎక్కడున్నా ఓ ప్రాణాన్ని కాపాడుకోవడం కోసం రక్తం కోసం తహతలాడిపోతాం అలాంటి రక్తాన్ని కేవలం డబ్బు సంపాదన కోసమే వాడుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని బిజెపి ఖమ్మం టూ టౌన్ అధ్యక్షుడు ధనియాకుల వెంకటనారాయణ యాదవ్ వైద్యాధికారులను డిమాండ్ చేశారు . సోమవారం ఖమ్మం నగరంలో ఓ బ్లడ్ బ్యాంకులో 2000 బ్యాగులు ఉన్నప్పటికీ కనీసం రక్తం కావాలంటే మళ్ళీ డోనర్లను సంప్రదించాలి అంటూ వైద్యాధికారులకు అందిన ఫిర్యాదు మేరకు తనిఖీలు చేయగా అక్రమంగా ఉంచిన 2000 శాంపిల్స్ బ్లడ్ ప్లేట్లెట్స్ ను వైద్యాధికారులు సీజ్ చేయడం అభినందనీయమన్నారు . ఖమ్మం నగరంలోని బ్లడ్ బ్యాంకులను ఆసరా చేసుకుని కొంతమంది అక్రమ సంపాదన మార్గంగా ఎంచుకొని ప్రాణాలు పోతున్నా కూడా సంబంధిత రక్తం గ్రూపులు ఉన్నప్పటికీ కూడా ఎవరికి అందజేయడం లేదని అలాంటి బ్లడ్ బ్యాంకులపై చర్యలు తీసుకొని వాటిని వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు . రోజుకు నిత్యం వివిధ రకాలుగా ఎంతోమంది వాహన ప్రమాదాలకి గురై రక్తం కోసం నిత్యం తిరుగుతూనే ఉన్న వారి బాధలను చూసి కూడా కనీసం కనికరించిన బ్లడ్ బ్యాంకులు అక్రమ సంపాదన మార్గంగా ఎంచుకొని రక్తాన్ని అమ్ముకోవడం దుర్మార్గం అన్నారు . వెంటనే వైద్యాధికారులు ఖమ్మంలో ఉన్న ప్రతి బ్లడ్ బ్యాంకు ను సందర్శించి రక్తం అవసరం ఉన్నవారికి వెంటనే రక్తం ఇచ్చే విధంగా తోడ్పాటు అందించాలని అ ద నంగా ఉంచిన బ్లడ్ శాంపిల్స్ ప్లాస్మా ప్లేట్లెట్స్ వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు .

## గ్రామంలో శివాలయం ప్రహరీ గోడ నిర్మాణం.

- జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి సమక్షంలో.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 30.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో, ఉన్నటువంటి (ఎం ఏ ట్యాంక్) ఊర చెరువు మొగిలిపాక నుండిమన గ్రామం లో ఉన్నటువంటి (ఎం ఏ ట్యాంక్) ఊర చెరువు మొగిలిపాక నుండి తుర్కపల్లి వరకు మరియు సర్వేపల్లి వరకు రోడ్డు కి ఇరువైపుల సర్కార్ తుమ్మ చెట్లు పెద్దవిగా పెరిగి రైతులు వాళ్ల బావుల వద్దకి వెళ్ళనికి యిబ్బందిగా మరడంతో మొగిలిపాక గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో శివాలయం లో ప్రహరి గోడ నిర్మాణం చేపట్టడం జరిగింది గ్రామ యువత స్నేహ యూత్ మరియు భజరంగ్ యూత్ సభ్యులు నిర్ణయం తీసుకొని ముడు గ్రామలకు వెళ్ళే ప్రజలకు యిబ్బంది కలుగుతుందనే అంశంపై మన గ్రామశాఖ మాజీ అధ్యక్షులు మొగిలిపాక పాపయ్య గారి సహకారంతో సొంత డబ్బులతో ఈ రోజు చెరువుకట్ట కి ఇరువైపులా సర్కారు తుమ్మ చెట్లను తొలగించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దసాని రామ చంద్రరెడ్డి ముద్దసాని రఘుపతి రెడ్డి జయసింహ రెడ్డి జిల్ల నాయకులు మమిడి సత్తి రెడ్డి జడిగే వెంకన్న కొండమీది సురేష్ ఎస్.కే. హుస్సేన్ జక్కుల ఐలయ్య గంట చంద్రయ్య మర్ల శ్రీశైలం షేక్ మౌలానా తదితరుల పాల్గొనడం జరిగింది పెరిగి రైతులు వాళ్ల బావుల వద్దకి వెళ్ళనికి యిబ్బందిగా మరడంతో మొగిలిపాక గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో గ్రామ యువత స్నేహ యూత్ మరియు భజరంగ్ యూత్ సభ్యులు నిర్ణయం తీసుకొని రెండు గ్రామలకు వెళ్ళే ప్రజలకు యిబ్బంది కలుగుతుందనే అంశంపై మన గ్రామశాఖ మాజీ అధ్యక్షులు మొగిలిపాక పాపయ్య గారి సహకారంతో సొంత డబ్బులతో ఈ రోజు చెరువుకట్ట కి ఇరువైపులా సర్కారు తుమ్మ చెట్లను తొలగించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దసాని రామ చంద్రరెడ్డి ముద్దసాని రఘుపతి రెడ్డి జయసింహ రెడ్డి జిల్ల నాయకులు మమిడి సత్తి రెడ్డి పబ్బు ఎల్లయ్య గౌడ్ జడిగే వెంకన్న కొండమీది సురేష్ ఎస్.కే. హుస్సేన్ జక్కుల ఐలయ్య గంట చంద్రయ్య మర్ల శ్రీశైలం షేక్ మౌలానా తదితరుల పాల్గొనడం జరిగింది

# తెలంగాణ ఉద్యమకారుల శాంతియుత దీక్ష విజయవంతం..



**సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కేంద్రం లో కొత్త బస్టాండ్ ఎదురుగ సోమవారం నాడు ఒక్కరోజు శాంతియుత దీక్ష ను నిర్వహించడం జరిగింది . ఈ దీక్ష కార్యక్రమాన్ని సీనియర్ ఉద్యమకారుడు అర్వపల్లి విద్యాసాగర్ , సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగు నరసింహరావు లు దీక్ష లో కూర్చున్న ఉద్యమకారులకు పూల దండలు వేసి ప్రారంభించారు . ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా" కే.వి.కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు కొన్ని హామీలను తమ మానిఫెస్టో లో ఆరు గ్యారంటీల పథకం లో ఆరో గ్యారంటీ గా ప్రతి తెలంగాణ ఉద్యమ కారుడి కి 250 చ: గ: స్థలాన్ని , గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలను , అమరవీరుల కుటుంబాలకి 25,000 రూపాయల పెన్షన్ సౌకర్యం నీ ఇస్తామని పొందుపరచడం జరిగినది కానీ అమలు చేయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు . తెలంగాణ ఉద్యమకారుల జీవితాలు తెలంగాణ ఉద్యమం వల్ల సర్వనాశనం అయ్యాయి . ఇక నైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేస్తారా లేదా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో మా ఉద్యమకారుల తడాకా ఏంటో చూపించమంటారా అని హెచ్చరించారు . ఈ దీక్షకి సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగు నరసింహరావు , ఏ.ఐ.ఎస్.ఆఫ్ రాష్ట్ర కార్యదర్శి ఇటిక్యాల రామకృష్ణ సంఘీభావాన్ని ప్రకటించారు . ఈ దీక్ష కార్యక్రమాన్ని పొలిటికల్ జేఏసీ మాజీ ఖమ్మం జిల్లా కన్వీనర్ కూరపాటి రంగరాజు నిమ్మరసం ఇచ్చి విరమించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం ఉమ్మడి జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , అర్వపల్లి విద్యాసాగర్ , బచ్చల పద్మా చారి , జడల వెంకటేశ్వరావు , గుండ్లపల్లి శేషగిరి , లింగనబోయిన సతీష్ , మట్టా దుర్గా ప్రసాద్ రెడ్డి , జ్వాల నరసింహ రావు , షేక్ అబ్బాస్ , కొండ్రు రజనీకాంత్ , ఎస్.డి. బురాన్ , ఆసిఫ్ , షేక్ నాగులు మీరా , భూక్యా శ్రీనివాస్ నాయక్ , పాలకుర్తి కృష్ణ , భట్టు రాజేందర్ నాయక్ , పెళ్ళూరు విజయ్ కుమార్ , రాచమల్ల ఉమయదవ్ , రెడ్డబోయిన వరలక్ష్మి , కొరివి ధనలక్ష్మి , రమాదేవి , మేరీ , గ్లోరి , అల్లిక సంతోష్ యాదవ్ , గాలి రాము గౌడ్ , ఇనుపనూరి శ్రీను , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , కామని అనంత లక్ష్మి , ధనలక్ష్మి , స్వరూప రెడ్డి , పద్మ , యక లక్ష్మీ , అమరుడు వేణు గోపాల్ తండ్రి బాబు , షకీల్ , వి.సుందరావు , అంకాలు , రవి , సైదా , మంద వెంకటేశ్వర్లు , గాయకుడు రాము , తదితరులు పాల్గొన్నారు .

# కోమటిరెడ్డి నరసింహారెడ్డి సేవలు ఎనలేనివి

- చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డికి పదవి విరమణ సన్మానోత్సవం
- యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు



**చౌటుప్పల్.జూన్ 30. సి కె న్యూస్ ప్రతినిధి,** యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ పురపాలక మున్సిపల్ కమిషనర్ గా కోమటిరెడ్డి నరసింహారెడ్డి అందించిన సేవలు ఎనలేనివని, ఉద్యోగికి పదవి విరమణ సర్వసాధారణమని,శేష జీవితం ఆనందంగా గడపాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వి హనుమంతరావు అన్నారు.చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గా పదవి విరమణ పొందుతున్న సందర్భంగా సోమవారం చౌటుప్పల్ ఎమ్మెస్ రెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఘనంగా పదవి విరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ భాస్కరరావులు హాజరై పదవి విరమణ పొందుతున్న కోమటిరెడ్డి నరసింహారెడ్డి దంపతులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి హనుమంతరావు మాట్లాడుతూ.. చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గా కోమటిరెడ్డి నరసింహారెడ్డి చౌటుప్పల్ పురపాలక కేంద్రానికి ఎనలేని సేవలను అందించారని తెలిపారు. సమయపాలన పాటిస్తూ చౌటుప్పల్ ను అభివృద్ధి చేయడంలో ఎంతో కృషి చేశారని అన్నారు. చౌటుప్పల నీటి సమస్య ఏర్పడినటువంటి విపత్కర పరిస్థితిలో ఆయన నిర్విరామంగా కృషి చేశారని తెలిపారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ.. పట్టణ ప్రగతి కార్యక్రమంలో, మున్సిపల్ విభాగంలో మున్సిపల్ కమిషనర్ గా కోమటిరెడ్డి నరసింహారెడ్డి విశేష సేవలు అందించారని కొనియాడారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ గా పదవీ విరమణ పొందిన కోమటిరెడ్డి నరసింహారెడ్డి దంపతులను జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ భాస్కరరావులు గజమాలతో సత్కరించడంతోపాటు జ్ఞాపికను అందజేసి శాలువాలతో సత్కరించారు.వారికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ నాయకులు, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది,వివిధ మున్సిపాలిటీలకు చెందిన మున్సిపల్ కమిషనర్లు కోమటిరెడ్డి నరసింహారెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఆర్డీఓ వి శేఖర్ రెడ్డి,ఎమ్మార్వో వీరా బాయి,ఎంపీడీవో సందీప్ కుమార్,చౌటుప్పల్ నూతన మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి,వివిధ మున్సిపాలిటీలా మున్సిపల్ కమిషనర్లు భాస్కర్ రెడ్డి, రాందుర్గా రెడ్డి, వెంకటేశ్వర నాయక్, అంజన్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, మాజీ మున్సిపల్

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడాన్ని బాధ్యతగా తీసుకోవాలి..

- బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కఠినమైన చర్యలు: సీపీ జి. సుధీర్ బాబు..
- ఆపరేషన్ ముస్కాన్-11 పోస్టర్ విడుదల చేసిన సిపి సుధీర్ బాబు...
- సంతోషంగా చదువుకుంటూ, ఆడుకుంటూ ఉండాల్సిన పిల్లల బాల్యాన్ని పాడుచేసే బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని రాచకొండ కమిషనర్ జి. సుధీర్ బాబు. పిలుపునిచ్చారు.




**ఎల్బీనగర్, జూన్ 30, సీ కే న్యూస్ ప్రతినిధి,** ఆపరేషన్ ముస్కాన్ - 11 కన్వర్జెన్స్ సమావేశం ఈరోజు నేరెడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బాల కార్మిక వ్యవస్థ సమాజంలో ఒక వ్యాధిగా మారిందని, ఇది చాలా మంది అమాయక పిల్లల బాల్యాన్ని నాశనం చేస్తోందని అభిప్రాయపడ్డారు. బాల కార్మికులకు మూల కారణం ప్రధానంగా తల్లిదండ్రుల పేదరికం, బలవంతపు భిక్షాటన చేపించే వారి బారిలో చిక్కుకుని వారి బంగారు భవిష్యత్తును కూడా కోల్పోతున్నారని సీపీ అన్నారు. పేదరికం కారణంగా సంఘ వ్యతిరేక శక్తుల చేతుల్లో చిక్కుకున్న పిల్లలు కొన్నిసార్లు బాల నేరస్థులుగా మారే అవకాశం ఉందని, సంఘ వ్యతిరేక శక్తులు చిన్న పిల్లలను ఉపయోగించి నేరాలకు పాల్పడే అవకాశం కూడా ఉందని ఆయన అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కార్మిక మార్కెట్‌లోకి నెట్టవద్దని సీపీ సూచించారు.

పిల్లల విద్య కోసం ప్రభుత్వం అనేక ఉచిత సంక్షేమ కార్యక్రమాలు మరియు పథకాలను అందిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సీపీ సూచించారు. బాల కార్మికుల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని, దీనిని ప్రజలు కూడా తమ నైతిక బాధ్యతగా పరిగణించాలని ఆయన అభిప్రాయపడ్డారు.

రాచకొండ నుండి మానవ అక్రమ రవాణా, బాల కార్మికులను నిర్మూలించడానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు సీపీ పేర్కొన్నారు. "మానవ అక్రమ రవాణాపై మేము ఉక్కుపాదం మోపుతున్నాము, ప్రత్యేక బృందాల ద్వారా పిల్లలను రక్షించాము, అక్రమ రవాణాదారులపై కేసులు నమోదు చేయబడ్డాయని ఆయన తెలిపారు. ఒడిశా, బీహార్ వంటి ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన కార్మికుల కోసం వారి ప్రాంతంలో వర్క్ సైట్ పాఠశాలలు ఏర్పాటు చేయబడ్డాయని, తద్వారా వారి పిల్లలు వారి విద్యను కొనసాగిస్తారని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో డిసిపి మహిళా భద్రతా టి. ఉష, సిడబ్ల్యుసి చైర్ పర్సన్లు కె. నరేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా, ఎ.ఎం. రాజారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, బి. జయశ్రీ, యాదాద్రి-భోంగిరి జిల్లా, టి. శ్యామ్ ప్రసాద్, ఆర్‌డిఓ, మల్కాజ్‌గిరి, కె. నర్సింహరావు, డిడబ్ల్యుఓ, యాదాద్రి-భోంగిరి జిల్లా, శ్రీ ఎం. పూర్ణ చందర్, ఎడిఓ/ఓ డిఇఓ, విద్య, ఆర్.ఆర్. జిల్లా, డాక్టర్ జి. శోభా రాణి, డిప్యూటీ డిఎంహెచ్ఓ, మేడ్చల్-మల్కాజ్‌గిరి, డాక్టర్ గీత, డిప్యూటీ డిఎంహెచ్ఓ, రంగారెడ్డి జిల్లా, ఎ. వెంకటేశ్వర్లు, అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్ కో-ఆర్డినేటర్, మేడ్చల్‌కు చెందిన డిసిపిఓ ఎండి. ఇంత్యాజ్ రహీమ్, రంగారెడ్డికి చెందిన డిసిపిఓ జి. ప్రవీణ్ కుమార్ %ఽ% యాదాద్రి జిల్లాకు చెందిన డిసిపిఓ కవిత, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పి. సాయి సుమన్, ఏహెచ్టియు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ. ఎస్. దేవేందర్, అన్ని రెవెన్యూ, హెల్త్, ఎడ్యుకేషన్, లేబర్ డిపార్ట్‌మెంట్ల అధికారులు, ఎన్జీవో చైల్డ్‌లైన్, (9) డివిజనల్ టీమ్ ఆఫీసర్లు, ఏహెచ్టియు సిబ్బంది పాల్గొన్నారు.

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

# దారికొస్తారా?

**పనితీరు పై పెదవి విరుపు.. ఎమ్మెల్యేలపై చంద్రబాబు ఆగ్రహం**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేల పనితీరుపై చాలా వరకూ అసంతృప్తిగా ఉన్నారని తెలిసింది. ఎక్కువ మంది ఎమ్మెల్యేలు జనాగ్రహాన్ని ఎదుర్కొంటున్నట్లు వివిధ సర్వేల ద్వారా నివేదికలు తెప్పించుకున్న చంద్రబాబు నేడు ఎమ్మెల్యేలకు క్లాస్ పీకే అవకాశముందని తెలిసింది. జులై రెండో తేదీ నుంచి ఇంటింటికి తొలి అడుగు కార్యక్రమంపై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేయడానికి రాష్ట్ర పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని చంద్రబాబు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కార్యక్రమంపై సూచనలు చేయనున్నారు. ప్రభుత్వం ఏడాది కాలం నుంచి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్లాలని చంద్రబాబు చెప్పనున్నప్పటికీ ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేసే అవకాశముంది.

**సర్వేలు చేయించి...**

అన్ని నియోజకవర్గాల్లో ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా సర్వే చేయించారు. దీంతో పాటు ప్రయివేటుసంస్థ నుంచి కూడా సర్వేలు చేయించారు. అన్నింటిలో ఎమ్మెల్యేలపై ఒకటే వ్యతిరేకత. మద్యం షాపుల్లో దందా. ఉచిత ఇసుకలో దోపిడీ. కాంట్రాక్టు పనుల్లో వైసీపీ నేతలతో లాలూచీ వంటి ఆరోపణలు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా గత ఎన్నికలలో పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను మరిచిపోయి వైసీపీ కార్యకర్తలకు కమీషన్లకోసం కక్కుర్తి పడి కాంట్రాక్టు పనులను అప్పగిస్తున్నట్లు కూడా ఫిర్యాదులు వస్తున్నాయి. టీడీపీకి గత ఎన్నికల్లో గెలిచిన నియోజకవర్గాల్లో కొందరు సీనియర్ నేతలు గెలిచిన చోట్ల మినహా మిగిలిన చోట్ల దాదాపు పరిస్థితి ఇలాగే ఉందన్న సర్వే నివేదికలు చంద్రబాబును కలవరానికి గురిచేశాయంటున్నారు.

**మళ్లీ టిక్కెట్ కావాలంటే...**


ఎమ్మెల్యేలను ఇప్పుడు గాడిలో పెట్టకపోతే ఇక రానున్న కాలంలో మరింత రాటు దేలి పోయి పార్టీ మరింత డ్యామేజీ అవుతుందని భావించిన చంద్రబాబు ఈ సమావేశంలో వారిపై సీరియస్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. మళ్లీ టిక్కెట్ కావాలంటే పనితీరు ఆధారంగానే ఎంపిక చేస్తామని స్ట్రాంగ్ వార్నింగ్ ఇస్తారని అంటున్నారు. పనితీరు బాగాలేకపోయినా, ఆరోపణలతో పాటు ప్రజా వ్యతిరేక ఉన్నట్లు కనిపడితే నిర్దాక్షిణ్యంగా పక్కన పెడతానని కూడా చంద్రబాబు హెచ్చరికలు జారీ చేసే అవకాశముంది. ఇది ఫస్ట్ వార్నింగ్ కింద తీసుకోవాలని, ఏదో అనుకుని ఇలాగే వ్యవహరిస్తే ఎమ్మెల్యేగా ఉన్నా నియోజకవర్గాలకు కొత్త ఇన్ ఛార్జిని ఎంపిక చేస్తానని కూడా చంద్రబాబు సంకేతాలు ఇచ్చే ఛాన్స్ ఉందని అంటున్నారు.

**ఎమ్మెల్యేల వాదన ఇలా...**

అయితే ఎమ్మెల్యేలు మాత్రం కార్యకర్తలు వత్తిడి తెచ్చినందుకు తాము మద్యం, ఇసుక వంటి వాటిలో తలదూర్చాల్సి వస్తుందని అంటున్నారు. ఎక్కువ మంది వ్యక్తిగత సమస్యలతో తమ దగ్గరకు వస్తున్నారని, వాటిని పరిష్కరించడం కష్టంగా మారుతుందని చెబుతున్నారు. అలాగే ద్వితీయ శ్రేణి నేతలు కూడా నియోజకవర్గాల్లో ఎవరి యాపారం వారే చేసుకుంటున్నందున తాము కొన్నింటిలో తప్పనిసరి పరిస్థితుల్లో తలదూర్చాల్సి వస్తుందని, మొన్నటి ఎన్నికల్లో గెలుపునకు తామే కారణమన్న అభిప్రాయంతో ఎక్కువ మంది ఉండటంతో వారి కోర్కెలను తీర్చలేకపోతున్నామని కొందరు ఎమ్మెల్యేలు వాపోతున్నారు. మొత్తం మీద ఎమ్మెల్యేల వాదనలో కొంత నిజమున్నప్పటికీ డ్యామేజీ అయ్యేది పార్టీ కాబట్టి వీటి నుంచి ఎలా బయటపడతారన్నది చూడాలి.

# ఇదేం వంటకం రా నాయినా... అక్కడ కూరల్లో మసాలాకు బదులు మట్టి వేస్తారట






ప్రస్తుత రోజుల్లో మసాలే లేనిదే ముద్ద దిగని వారు లోకంలో చాలా మంది ఉన్నారు. వెల్లుల్లి.. అల్లం... దాల్చిన చెక్క.. మసాలా దినుసులను దట్టంగా కూరకు పట్టిస్తే.. నా సామిరంగా ఆ రుచే వేరు..ఇక ఆ వీధిలోని వారందరూ పిన్ని... అత్త అని వరుసలు కలుపుతూ.. భోజనం వేళకు ఆ ఇంటికి వాలిపోతారు. కాని ఓ దీవిలో నివసించే ప్రజలు మసాలా దినుసులకు బదులు మట్టితో కూరలు చేస్తారట.. ఏమిటి మట్టితో కూరలు అని అనుకుంటున్నా.. ఇది నిజమండి.. అది కాస్త పర్యాటక ప్రదేశం కావడంతో టూరిస్టులు కూడా ఆ వంటకాలను లొట్టలేసుకుకొని లాగించేస్తారట.. కూరల్లో మట్టి విషయం ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. . . .

ఇండియన్ వంటకాల్లో మసాలకు ఉన్న స్థానం ప్రత్యేకం. నాన్ వెజ్ వంటలకు ఘాటైన మసాలా వేస్తే వాసన వీధి చివర వరకూ వెళ్లాల్సిందే. ఒక్క నాన్ వెజ్ ఏంటి.. వెజ్ కర్రీస్ లో కూడా మసాలాలు వేస్తే ఆ రుచే వేరు. చాలామంది మసాలు లేకుండా ఏ వంట వండరేమో కదా..వివిధ దేశాల ప్రజలు వారి వారి రుచికితగ్గట్లు మసాలను తమ వంటకాల్లో దట్టిస్తుంటారు. కాని ఓ దీవి ప్రజలు కూరల్లో మసాలాకు బదులు మట్టి వేసి వండుతారట.

ఆ దీవిలో ఆహార కొరత లేదు. ఏవి తినాలన్నా లభిస్తాయి. కానీ అక్కడి ప్రజలు మట్టిని తింటారు. అంటే... భోజనం బదులు మట్టిని తింటారని కాదు... వారు వండే వంటల్లో పోపులు, సుగంధ ద్రవ్యాల బదులు మట్టిని వాడుతారు. అదే వారికి ఎంతో టేస్టీగా ఉంటుంది. నిజానికి అది తినదగ్గ మట్టే. ఎందుకంటే... ఆ దీవిలో ఓ రంగుల పర్వతం ఉంది. చూడటానికి ఎంతో అందంగా ఉంటుంది. పర్వతాన్ని మొత్తం తినవచ్చు. ప్రపంచంలో తినదగ్గ పర్వతం అది ఒక్కటే. అదాని అసలు పేరు హెూర్మజ్ దీవి ఇరాన్ పక్కన పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో... సముద్రంలో ఉంటుంది. ఇరాన్ తీరానికి 8 కిలోమీటర్ల దూరంలో కనిపిస్తుంది.

ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా ఈ ఐలాండ్‌లోని పర్వతాలు వివిధ వర్ణాల్లో కనిపిస్తూ కనువిందు చేస్తాయి. అందుకే ఈ ప్రాంతాన్ని రెయిన్‌బో ఐలాండ్ అని కూడా అంటారు.. ఇక్కడి ఒక్కో రంగు పర్వతం ఒక్కో రుచిగల మట్టిని కలిగి ఉంటుందట. దీంతో స్థానిక ప్రజలు ఈ పర్వతాల మట్టిని మసాలా దినుసులు కలిపినట్టు కలిపేసి.. వంటల్లో వేస్తారు.. ఇక్కడి మట్టిలో ఐరన్‌తోపాటు 70 రకాల ఖనిజాలున్నాయట. దీంతో ఈ మట్టి మసాలాలు రుచికరంగా ఉండటమే కాదు.. ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని స్థానికులు అంటున్నారు.

ఈ ఐలాండ్‌లోని పర్వతాల్లో ఖనిజాలు నిక్షిప్తమై ఉన్నాయని, అవే కాలక్రమంలో మట్టిలో కలిసిపోయాయని భౌగోళిక శాస్త్రవేత్తలు తెలిపారు. అయితే, మట్టికి రుచి ఉండటం ఆశ్చర్యకరమైన విషయమన్నారు. ఇక్కడి ప్రజలు ఆ రుచిని గుర్తించి వంటల్లో ఉపయోగిస్తున్నారని వెల్లడించారు. ఈ రంగురంగుల పర్వతాలను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే పర్యటకులు వస్తారు. వారు కూడా హర్మూజ్ ఐలాండ్ ప్రత్యేక వంటలను రుచి చూసి ఫిదా అవుతుంటారు. ఆ దీవికి పర్యాటకులు వెళ్తే రకరకాల వంటలు టేస్ట్ చూడవచ్చు. కచ్చితంగా అవి ప్రత్యేక రుచితోనే ఉంటాయి. ఎందుకంటే... ఆ తినదగ్గ పర్వత మట్టి ప్రత్యేకత అది. మనం వంటల్లో సుగంధ ద్రవ్యాల్ని ఎలా చేర్చుతామో... వాళ్లు అలా... రకరకాల రంగుల మట్టిని వంటల్లో వేస్తారు. సువాసన, అదిరిపోయే రుచి వస్తుంది. ఆ రంగుల మట్టిలో కొన్ని రంగులు పుల్లగా ఉంటాయి... కొన్ని తియ్యగా ఉంటాయి. టూరిస్టులు వెళ్లినప్పుడు తాజా చేపల్ని పట్టి... వాటిని వండి... ఆ మట్టిని వేసి... సెర్వ్ చేస్తారు. అది పర్యాటకులకు బాగా నచ్చుతుంది. వాళ్లు తయారుచేసే ఓ రకమైన సాస్‌ని రెండు రోజులు ఎండలో ఉంచుతారు. తర్వాత దానితో సురాగ్ ( భోజనం వండుతారు. అది చాలా కలర్‌ఫుల్‌గా ఉంటుంది. ఇరాన్‌తోపాటూ... విదేశీ పర్యాటకులకు అది ఎంతో ఇష్టం.

ఆ పర్వతం విచిత్రంగా కనిపిస్తుంది. ఆ పర్వతంలో తెలుగు, ఎరుపు, గ్రీన్, బ్రౌన్, ఎల్లో, బీజ్, గోల్డ్ ఇలా చాలా రంగులుంటాయి. అది ఓకే గానీ మట్టిని తింటే ఏమీ కాదా అనే డౌట్ మనకు ఉండొచ్చు. భౌగోళికంగా చూస్తే... నిజానికి అది మట్టి కాదు. అవన్నీ రకరకాల ఖనిజాలు. అందులో ఉప్పు కూడా ఉంటుంది. అందువల్లే అవి కలిపిన ఆహారం ఆరోగ్యకరమైనదిగా తేల్చారు. 60 కోట్ల సంవత్సరాల కిందట... ఈ దీవి పూర్తిగా సముద్రంలో ఉండేది. 50వేల సంవత్సరాల కిందట భూకంపాల వల్ల ఇది సముద్రం నుంచి పైకి లేచింది. అక్కడి సముద్ర తీరాలు కూడా కాలుష్యం లేకుండా చూడచక్కగా ఉంటాయి. అక్కడికి వెళ్లిన వాళ్లు తమతో అక్కడి మట్టిని కొనుక్కొని తెచ్చుకోవచ్చు. ఇందుకోసం బాటిళ్లలో మట్టిని అమ్ముతారు.కూర్చొని తింటే కొండలైనా కరిగిపోతాయంటారే... అందుకు ఈ దీవే బెస్ట్ ఎగ్జాంపుల్. ఆ రంగుల పర్వతం క్రమక్రమంగా తరిగిపోతోంది. అందువల్ల ఈ దీవి ప్రత్యేకతను కాపాడేందుకు ఇరాన్ పర్యావరణ డిపార్ట్‌మెంట్ ప్రయత్నిస్తోంది. భవిష్యత్ తరాలకు కూడా ఇది ప్రత్యేకతను పంచేలా చర్యలు తీసుకుంటోంది.


# వ్యాయామంతో ప్రయోజనాలు పురుషుల కంటే మహిళలకే ఎక్కువట!

- అమెరికన్ కార్డియాలజీ జర్నల్ లో ఆసక్తికర అధ్యయనం
- వ్యాయామం వల్ల మహిళల్లో మరణ ముప్పు 24 శాతం తగ్గుతోందని వెల్లడి
- పురుషుల్లో అది 15 శాతమేనని వివరణ



ఆడ, మగ అని కాకుండా ప్రతి ఒక్కరికీ శారీరక వ్యాయామం తప్పనిసరి. దేహం ఆరోగ్యంగా, సాఫీగా తన జీవక్రియలను నిర్వర్తించడానికి, బలంగా తయారవడానికి వ్యాయామం తోడ్పడుతుంది. అయితే, జర్నల్ ఆఫ్ ద అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీలో ప్రచురితమైన ఓ కథనం ఆసక్తికర అంశాలను వెల్లడించింది. వ్యాయామం వల్ల పురుషుల కంటే మహిళలకే ఎక్కువ ప్రయోజనాలు కలుగుతున్నాయని ఆ అధ్యయనం చెబుతోంది. ట్రెడ్ మిల్ పై వాకింగ్ చేయడం, స్పోర్ట్స్ లో పాల్గొనడం, రన్నింగ్ చేయడం వంటి ఎక్సర్ సైజులు పురుషులు, స్త్రీలు సమానంగా చేసినా... మహిళలకే అధిక లాభం కలుగుతోందట. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల మహిళల్లో అకాల మరణం ముప్పు 24 శాతం తగ్గుతుండగా... అంత సమయం పాటు వ్యాయామం చేసిన పురుషుల్లో అకాల మరణం ముప్పు 15 శాతం మాత్రమే తగ్గుతోందని అధ్యయనంలో పేర్కొన్నారు. నిత్యం వ్యాయామం చేసే మహిళల్లో గుండెపోటు, పక్షవాతం సమస్యలతో మరణించే ముప్పు 34 శాతం తగ్గుతుండగా, నిత్యం వ్యాయామం చేసే పురుషుల్లో ఇది కేవలం 14 శాతం మాత్రమేనని పరిశోధకులు వివరించారు.

మహిళలు వారానికి 140 నిమిషాల పాటు వ్యాయామం చేస్తే అకాల మరణాల నుంచి 18 శాతం ముప్పు తప్పించుకుంటుండగా, అదే స్థాయిలో ముప్పు తప్పించుకోవడానికి పురుషులు 300 నిమిషాల పాటు, అంతకంటే ఎక్కువ సమయం పాటు వ్యాయామం చేయాల్సి వస్తుందట. ఎక్సర్ సైజుల్లో రకాలు, వ్యాయామ వేగం, వ్యాయామ సమయం... ఇలా అన్ని విధాలుగా చూసినా మహిళలకే అత్యధిక లాభం కలుగుతున్న నేపథ్యంలో... మహిళలు ఏ కొంచెం తీరిక దొరికినా వాకింగ్ చేయడమో, ఇంట్లోనే ఉండి తోట పని చేసుకోవడమో చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. తక్కువ సమయంలోనే మహిళలు ఎక్కువ ప్రయోజనం పొందే వీలుండడంతో మహిళలు వ్యాయామానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని చెబుతున్నారు.



## భూల్ చుక్ మాఫ్ కోసం వామికా చేసిన మార్పు అభిమానులను ఆశ్చర్యపరిచింది



# మగాళ్లు అలా చూడటం ఆస్వాదిస్తానంటోంది!


వివాహం పై ఎవరి అభిప్రాయం వారిది. ఇండస్ట్రీలో పెళ్లి చేసుకోని సెలబ్రిటీలు చాలా మంది ఉన్నారు. పెళ్లికి చేసుకుని విడిపోయిన రాంగోపాల్ వర్మ, పెళ్లి చేసుకుని పెళ్లి చేసుకోవద్దని యువతకు సలహాలిచ్చే పూరి జగన్నాధ్ బ్యాచిలర్ లైఫ్ గురించి ఎంతో గొప్పగా చెబుతుంటారు. కొన్నాళ్లు ఉండిపోయే జీవితానికి పెళ్లి అవసరం లేదని ఎంతో ఓపెన్ గా చెబుతుంటారు. ఇదే తరహాలో హరీష్ శంకర్ కూడా ఓ సందర్భంలో మాట్లాడారు.వీళ్ల వ్యాఖ్యల్ని సమర్థించిన వారు చాలా మంది ఉన్నారు. వీళ్లలో మహిళా సెలబ్రిటీలు మినహాయింపు కాదు. పెళ్లి లేకుండా ఉన్న నటీమణులు చాలా మంది ఉన్నారు.

అందులో బాలీవుడ్ నటి దివ్యా దత్ ఒకరు. ఇటీవలే ఆమె 40 ఏళ్లు వచ్చినా ఇంకా పెళ్లి ఎందుకు చేసుకోలేదు? అనే ప్రశ్న ముందుకెళ్లింది. అందుకు ఆమె ఇలా స్పందించింది. మంచి వ్యక్తిదొరికితే వివాహం చేసుకోవడం మంచిదే.అదే పెళ్లి లేకపోతే జీవితం ఇంకా అందంగా ఉంటుందని నమ్ముతాను. అందుకే పెళ్లికంటే మిమ్మల్ని మీరు ప్రేమించుకోవడం మంచిదని చెబుతాను. నాపై చాలా మంది పురుషులు శ్రద్ధ పెడుతుంటారు. నన్ను తదేకంగా చూస్తుంటారు. నేను వాటిని ఆస్వాదిస్తాను. కానీ అక్కడ కరెక్ట్ అయితేనే రిలేషన్ ఉండాలి. ఒక వ్యక్తి మీ చేయి పట్టుకుని ఉంటాడని భావించాలి. నమ్మాలి.ఒకవేళ అలా జరగలేదంటే పరిస్థితి ఏంటి? అందుకే నా కోసం నేను ఉన్నా. నాతో ప్రయాణం చేసే సహచరుడిగా ఉండటానికే ఇష్టపడతా. అలా లేకపోయినా నేన సంతోషంగా ఉండగలను. నా ప్రాణ స్నేహితుడు అందంగా ఉండి ఎందుకు పెళ్లి చేసుకోలేదు? అంటే ఆ స్టేజ్ ఎప్పుడో దాటిపోయానని చెప్పా - అంది.



## అంజలి గ్లామరస్ లుక్‌లో అబ్బురపరిచింది

# హాలీవుడ్ వద్దు టాలీవుడ్ బెస్ట్.. పీసీ మైండ్ గేమ్



బాలీవుడ్ నుంచి అకస్మాత్తుగా నిష్క్రమించింది ప్రియాంక చోప్రా. ఒక అమెరికన్ గాయకుడిని పెళ్లాడి, అటుపై హాలీవుడ్ లో వరుసగా సినిమాలు, వెబ్ సిరీస్ లలో నటించింది. కానీ ఉన్నట్టుండి నేరుగా భారతదేశవ్యాప్తంగా మార్మోగుతున్న ఆస్కార్ విన్నింగ్ టాలీవుడ్ వైపు దృష్టి సారించింది. ఇక్కడ దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి సినిమాకి సంతకం చేసింది. తనను వెతుక్కుంటూ వచ్చిన అవకాశాన్ని అస్సలు కాదనుకోలేదు. దీనికి కారణం... ఏమై ఉంటుంది? ఇది ఒక్కరోజులో ఒక్క క్షణంలో తీసుకున్న నిర్ణయమా? అంటే అవునని చెప్పలేం. ప్రియాంక చోప్రా హాలీవుడ్ కి వెళ్లినా అక్కడ సంతృప్తికరమైన కెరీర్ ని సాగించలేదని కూడా అర్థం చేసుకోవాలి. పెద్ద స్టార్ల సరసన అవకాశాలు దక్కినా, అవన్నీ రొటీన్ గా సాగాయి. ఇటీవలి సినిమాల్లోను క్వాంటికో, సిటాడెల్ సిరీస్ లలో చూసేసిన పాత్రలనే పీసీ రిపీట్ చేస్తోంది. ఈ సిరీస్ లలో నెగెటివ్ షేడ్ ఉన్న పాత్రలను పోషించిన ప్రియాంక చోప్రా యాక్షన్ మోడ్ లో కనిపించింది. ఇప్పుడు మరోసారి -హెడ్స్ ఆఫ్ స్టేట్ - సినిమాలోను పీసీ ఇదే తరహా పాత్రలో కనిపిస్తోంది.ఇదంతా చూస్తుంటే పీసీ ఉన్నట్టుండి మార్పు కోరుకుందనే అర్థమవుతోంది. ఇప్పుడు మహేష్ - రాజమౌళి సినిమాతో ఈ గ్యాప్ ని ఫుల్ ఫిల్ చేసుకోవాలని భావిస్తోంది. కొన్నేళ్లుగా భారతదేశంలో సినీపరిశ్రమలన్నీ ఒకే పరిశ్రమగా రూపాంతరం చెందుతున్నాయి. బాలీవుడ్ లో సినిమా తీసినా టాలీవుడ్ స్టార్లు నటిస్తున్నారు. టాలీవుడ్ లో సినిమా చేసినా టాలీవుడ్ స్టార్లు కనిపిస్తున్నారు. దీనివల్ల భిన్నత్వంలో ఏకత్వం సాధ్యమవుతోంది. ఇక హిందీ చిత్రసీమకు ధీటైన బడ్జెట్లతో తెలుగు, కన్నడం, తమిళంలో సినిమాలు తీస్తున్నారు గనుక ఇప్పుడు హీరోయిన్లకు ఏదో ఒక పెద్ద పరిశ్రమపై ఆధారపడాల్సిన అవసరం అసలే లేదు. అందువల్ల ప్రియాంక చోప్రా నేరుగా టాలీవుడ్ లో అడుగుపెట్టింది. బాలీవుడ్ అగ్ర కథానాయకులతో అవకాశాల కోసం కూడా అసలు వేచి చూస్తున్నట్టే కనిపించడం లేదు. బాలీవుడ్ లో తనకు అవకాశాలు రాకుండా కుట్ర జరిగింది! అని బహిరంగంగా ప్రకటించిన ప్రియాంక చోప్రా, ఇప్పుడు ఈ కొత్త అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తెలివిగా పాతిండియన్ సినిమాలలో కీలక భూమిక పోషిస్తుందేమో చూడాలి.